సాక్షి 24|7

వైఎస్సార్ జిల్లా

సోమవారం 28-8-2017

జీఎస్టీ పేరు.. దోపిడీ తీరు..

సామాన్యులకు ఇప్పటిదాకా జీఎస్టీ (వస్తు సేవల పన్ను) గురించి తెలిసింది అంతంత మాత్రమే. వ్యాపారులకు సైతం పూర్తి స్థాయిలో అవగాహనలేదు. కానీ జీఎస్టీ ఎఫెక్ట్‌ను చూపి వ్యాపారులు అధిక ధరలకు సరుకుల అమ్మకాలు సాగిస్తున్నారు. మధ్య తరగతి ప్రజలు పప్పుచారు తినడం కూడా గగనమైందంటున్నారు.

- తగ్గని పప్పులు,మసాలా దినుసుల ధరలు
- 50 శాతం మంది వ్యాపారులకు జీఎస్టీ రిజిస్ట్రేషన్లు లేవు
- మధ్య తరగతి ప్రజలకు తప్పని ధరాఘాతం
- నిద్రావస్థలో వాణిజ్య పన్నుల యంత్రాంగం

2లో

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి వెంకటరమణ మృత్యుంజయకుంటలో నివాసం ఉంటున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఇంట్లోని వారు సరుకులు తీసుకురమ్మని పంపారు. ఆయన సమీపంలోని ఓ దుకాణానికి వెళ్లారు.సరుకులు కావాలని పట్టీ ఇచ్చారు. దుకాణదారుడు అన్నీ ఇచ్చాడు. ఇదేమందయ్యా..! కందిపప్పు కిలో రూ.60-65 మధ్య ధర ఉంటే నీవేమో రూ.90 రాశావని దుకాణదారుడిని నిలదీశారు. అవునయ్యా...జీఎస్టీ అమలులోకి వచ్చింది.. నన్నేం చేయమంటావని అన్నాడు. అన్ని సరుకులకు జీఎస్టీ లేదు కదా? అని వెంకటరమణ దుకాణదారుడిని ప్రశ్నించారు. మా ధర ఇంతే తక్కువకు ఎక్కడైనా వస్తే తెచ్చుకో...అని అన్నాడు.



గంగ ఒడికి గణేషుడు

8,9లో



ఏకదంతాయ.. గౌరీ తనయాయ ధీమహి.. దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా.. దయుంచయా దేవ. అంటూ వినాయక భక్తిగీతాలు మార్మోగుతుండగా టపాసుల మోత.. నృత్యాల మధ్య గణేషుడి నిమజ్జన శోభాయాత్ర ఆదివారం వైభవంగా జరిగింది. భక్తుల పూజలందుకొన్న గౌరమ్మ తనయుడు గంగమ్మ ఒడిలో సేదతీరాడు.

ఉద్రిక్తత



జమ్మలమడుగు నియోజకవర్గం గొరిగెనూరులో మంత్రి ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ పీఆర్ అనుచరులు బాహాబాహీకి దిగడంతో సర్దిచెబుతున్న పోలీసులు

3లో

నిర్లక్ష్యం..నిరీక్షణ

- పేదల ప్రాణాలతో చెలగాటం
- రక్త పరీక్షల రిపోర్టులో వ్యత్యాసాలు
- ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో నామమాత్రపు వైద్యం

అధర్మాసుపత్రి 5



రక్త పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం : వ్యాధి నిర్ధారణ, తీవ్రత తెలియాలంటే వ్యాధిగ్రస్తుడికి రక్త పరీక్ష చేస్తారు. దీని ఆధారంగానే వైద్యులు చికిత్స చేయాలి. ఇలాంటి పరీక్షల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సంఘటనలు ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా ఆస్పత్రికి వచ్చిన వారి వ్యాధి నయంకాకపోగా టెన్షన్‌తో

- మిగతా 2లో ▶

కదులుతున్న తెసెతుట్టె 7లో

చెలరేగిన చిత్తూరు 16లో

జీఎస్టీ పేరు.. దోపిడీ తీరు

కడప అగ్రికల్చర్‌/కోటిరెడ్డి సర్కిల్‌:

మామూలుగా జీఎస్టీ అమలైతే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయని అందరూ భావించారు. కానీ హోల్‌సేల్‌ వ్యాపారులు పన్నులు చెల్లించలేమంటూ రిటైలర్లకు విక్రయించే ధరలను పెంచేశారు. ఇదే సాకు చూపి చిరు వ్యాపారులు సైతం ధర పెంచి విక్రయిస్తున్నారు. కంపెనీ ప్యాకెట్లలో లేని(నాన్‌ ప్యాక్‌డ్‌) వస్తువులకు జీఎస్టీ లేదని నిబంధనలు చెబుతున్నాయని వినియోగదారులు అంటున్నారు. కానీ దుకాణదారులు అన్ని వస్తువులకు పన్నులు ఉన్నాయంటూ ధరలను పెంచేశారు. జీఎస్టీకి సంబంధించి ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లను చాలా మంది వ్యాపారులు చేసుకోలేదు. కానీ బిల్లులు ఇవ్వకుండానే ధరలు మాత్రం పెంచారు. హోల్‌సేల్‌లో కొన్నప్పుడు తాము ముందే పన్నులు చెల్లించామని వ్యాపారులు వినియోగదారులతో వాదనలకు దిగుతున్నారు.

జీఎస్టీ అమలులో ఉన్నా..

మార్కెట్‌లో జీఎస్టీ వచ్చినప్పటి నుంచి చాలా సరుకుల ధరలు తగ్గాల్సి ఉంది. ఇప్పటికీ మూడేళ్ల నుంచి ఉన్న ధరలతోనే అమ్ముతున్నారు. పప్పులు, మసాలా దినుసులు, బియ్యం ధరలు తగ్గిస్తూ జీఎస్టీ శ్లాబ్‌లో ఉంచారు. వ్యాపారులు మాత్రం ప్రభుత్వం చెప్పినట్లు ధరలు ఏ మాత్రం తగ్గలేదని వినియోగదారులను బోల్తా కొట్టిస్తున్నారు. జిల్లాలో దాదాపు 70 శాతం మంది సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే ఉన్నారు. చాలీ చాలని సంపాదనతో జీవనం సాగిస్తున్నారు. ఇల్లు గడవడం కూడా ఇబ్బందిగా ఉన్న తరుణంలో జీఎస్టీ దెబ్బతో ధరలు పెరిగి కుంగిపోతున్నారు. పప్పులు, మసాలా దినుసుల ధర బాగా తగ్గినా వ్యాపారులు ఒక్క రూపాయి కూడా తగ్గించలేదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీఎస్టీ శ్లాబ్‌కి మార్కెట్‌లోని వస్తువుల ధరలకు చాలా తేడా కనిపిస్తోంది. హోల్‌సెల్‌గా వస్తువులను సరఫరా చేసే బడా వ్యాపారులు సిండికేట్‌ కావడం, కార్పొరేట్‌ వ్యాపార సంస్థల చేతుల్లో ధరల నిర్ణయాధికారం ఉంటుందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

పట్టించుకోని కమర్షియల్‌ ట్యాక్స్‌ యంత్రాంగం

జిల్లాలో చాలా మంది వ్యాపారులు సిండికేటై జీఎస్టీ సాకుతో ధరలనుతగ్గించలేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కిలో కంది పప్పు కొంతమంది వ్యాపారులు రూ.60–65 మధ్య అమ్ముతుంటే మరి కొందరు రూ.80–90లతో విక్రయిస్తున్నారు. బియ్యం కిలో ధర రూ.50 ఉండగా దానిని రూ.80లకు విక్రయిస్తున్నారు. కంపెనీ ప్యాకింగ్‌లేని కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు, వేరుశనగ పప్పులను, మసాలా దినుసులను ఇష్టారాజ్యంగా వారికి తోచిన ధరకు విక్రయిస్తున్నారు. సామాన్యులు ఇదేమిటని ప్రశ్నిస్తే ఏం చేయమంటావ్‌.. ప్రభుత్వం జీఎస్టీ అనే పన్ను విధించింది. ఆ ధరకే మేం కొనుగోలు చేసి మీకు విక్రయిస్తున్నామనే సమాధానం వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. జిల్లాలోని సరుకుల దుకాణాలను తనిఖీ చేయాల్సిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ధరలు పెంచేశారు



మార్కెట్‌లో ధరలు చూస్తే దిక్కుతోచడం లేదు. మా బోటి సామాన్యులు సతమతమవుతున్నాం. మార్కెట్లో ఇలా జరగుతుంటే అధికారులు ఏం చేస్తున్నట్లో అర్థం కావడం లేదు. అదేందో జీఎస్టీ పన్ను అని చెప్పి దోచుకుంటున్నారు.

-తస్లీమా, గృహిణి, టూటౌన్‌ ఏరియా, కడప

ఏ సరుకు కొనలేని పరిస్థితి



అంగడికి పోయి ఏ వస్తువు కొనాలన్నా భయమేస్తోంది. అంగట్లో అన్నీ ఫిక్స్‌డ్‌ రేటు అంటున్నారు. అందరూ కొత్త పన్నులు వచ్చాయి.. సరుకుల ధరలు తగ్గుతాయి అని చెబుతుంటే విన్నాను. కానీ అంగడికి పోతే ఏదీ తగ్గలేదు. రూపాయి రూపాయి పెంచి అమ్ముతున్నారు. సరుకులు కొనలేకున్నాం.

-ఓబుళమ్మ, విజయనగర్‌ కాలనీ, కడప

అధిక ధరలకు విక్రయిస్తే కేసులు పెడతాం



సరుకులపై జీఎస్టీ ఉన్నా భారీగా పెంచలేదు. బియ్యంకు జీఎస్టీ లేదు. కొందరు వ్యాపారులు అధిక ధరలకు సరుకులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. త్వరలో దాడులు చేస్తాం. జిల్లాలోని వ్యాపారులు అధిక ధరలకు సరుకులు అమ్ముతుంటే వారి దుకాణాలపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తాం.

-శ్రీలక్ష్మి, డిప్యూటీ కమీషనర్, జిల్లా వాణిజ్య పన్నుల శాఖ

మంత్రి ఆది మహిళలకు క్షమాపణ చెప్పాలి

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్‌: నాడు దళితులు శుభ్రంగా ఉండరని, చదువురాని వారని నోరు పారేసుకున్న మంత్రి ఆదినారాయణరెడ్డి శనివారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో జరిగిన హౌసింగ్‌ భూమి పూజ కార్యక్రమంలో మహిళలను కించపరుస్తూ మాట్లాడటంపై వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి డిమాండ్‌ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మంత్రి నోటి దురుసు, భాషను మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశాలకు డ్వాక్రా మహిళలను పిలుచుకొచ్చిన నాయకులు వారు వెళుతుంటే మాకు తీట పట్టి మీ వద్దకు వచ్చామా... సభ నుంచి లేచి వెళ్లిపోతారా అని మాట్లాడటం అభ్యంతరకరమైన మాటలన్నారు. ఆదినారాయణరెడ్డి నోరు అదుపులో ఉంచుకోకపోతే తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. రాళ్లతో చేసిన దాడి ఒక దాడా ... దీనికి వైఎస్సార్‌సీపీ రాద్ధాంతం చేస్తోందని శిల్పా మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి విషయంపై మంత్రి మాట్లాడటం చూస్తుంటే బాంబులతోనో, తుపాకులతోనో దాడి చేసి పదిమంది మరణిస్తే కానీ అది ఒక సంఘటనగా కనిపించదని మంత్రి అనడం ఆయన రక్తంలో ఉన్న ఫ్యాక్షనిజాన్ని బయటపెడుతోందని వివరించారు. నంద్యాల ఉప ఎన్నికలో 30వేల మెజారిటీతో గెలుస్తామని మంత్రి మాట్లాడటం విడ్డూరంగా, ఆశ్చర్యంగా ఉందన్నారు.

ముగ్గురు మంత్రులు రాజకీయ వ్యభిచారులు

మంత్రులు ఆదినారాయణరెడ్డి, అమరనాథరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాజకీయ వ్యభిచారులని ఎమ్మెల్యే అన్నారు. రెండు లక్షల మంది ఓటర్లకు మొదటి విడత ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున, రెండో విడుత రూ.3వేలు చొప్పున మొత్తం రూ.100 కోట్లు పంచారన్నారు. ఇంత చేసినా ఓడిపోవడం ఖాయమన్నారు. ఒక వేళ పొరపాటున గెలిచినా ఆ గెలుపు గెలుపే కాదన్నారు. నీలాగా మంత్రి పదవి కోసం ఫ్యాన్‌గుర్తుకు ఓట్లు వేసిన జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజల పరువును చంద్రబాబు కాళ్ల వద్ద పెట్టే మనస్తత్వం తనది కాదన్నారు.

మరణం లేని ప్రజా నాయకుడు వైఎస్సార్‌

నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల తర్వాత మా పార్టీ మూసుకోవాలని మంత్రి ఆది చెప్పాడని, అయితే వైఎస్సార్‌ మరణం లేని ప్రజా నాయకుడని, ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన పేరున ఉన్న వైఎస్సార్‌ కాంగ్రెస్‌పార్టీకి మరణం లేదన్నారు. తెలుగు భాష మాట్లాడే వారు ఉన్నంత వరకు పార్టీ జీవించే ఉంటుందన్నారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు మీకు టికెట్‌ ఇవ్వకుండా వదిలేస్తాడన్నది స్పష్టమన్నారు. జమ్మలమడుగుకు టికెట్‌ రామసుబ్బారెడ్డికేనని ఇప్పటికే ఎంపీ రమేశ్‌ స్పష్టం చేశారని తెలిపారు. మంత్రి అప్పుడు ఏ పార్టీ వాడో చెప్పాలని తెలిపారు. పేదవారికి ఇచ్చే ఇళ్ల విషయంలో తన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పలేదన్నారు. 2014 ఎన్నికలకంటే ముందు చంద్రబాబు మేనిపెస్టోలో పెట్టిన విధంగా పేదలకు రెండు సెంట్ల స్థలంలో ఇళ్లు కట్టించి రిజిస్ట్రేషన్‌ చేయించి ఇస్తానని చెప్పిన సీఎం, ఇప్పుడు ముక్కాల్‌ సెంట్‌లో ఇల్లు కట్టించి ఇవ్వడానికి రూ.50వేలు, రూ.లక్ష ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్‌, గోపవరం సర్పంచ్‌ దేవీ ప్రసాదరెడ్డి, మైనారిటీ నాయకుడు ఆయిల్‌ మిల్‌ ఖాజా పాల్గొన్నారు.

నిర్లక్ష్యం..నిరీక్షణ

▶ మొదటిపేజీ తరువాయి

కొత్త సమస్యలు తెచ్చుకుంటున్నారు. ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో గతంలో ఆస్పత్రి ల్యాబ్‌లోనే అన్ని రకాల పరీక్షలు నిర్వహించేవారు. మ్యాన్‌వల్‌ పరీక్షలు కావడంతో ఫలితాల్లో తేడా వచ్చేవి కావు. ఇటీవల ప్రభుత్వం అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో రక్తపరీక్షలను మెడాల్‌ అనే ప్రైవేట్‌ సంస్థకు అప్పగించింది. సుమారు 40 రకాల పరీక్షలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా కొన్ని రకాల టెస్టులు మాత్రమే నిర్వహిస్తున్నారు.

ఇష్టారాజ్యం.. తప్పుడు పరీక్షలు

జిల్లా ఆస్పత్రికి వచ్చే వారిలో సుమారు 150 మందికి పైగా రక్త పరీక్షలు నిర్వహిస్తారు. వర్షా కాలంలో ఈ సంఖ్య 300 పైగా ఉంటుంది. ఉదయం పరీక్షలు చేయించుకుంటే గంట లోపే రిపోర్టు ఇవ్వాల్సి ఉంది. అయితే ఇక్కడి మెడాల్‌ సంస్థ ప్రతినిధులు మరుసటి ఇస్తున్నట్లు రోగులు చెబుతున్నారు. శనివారం పరీక్ష చేయించుకున్న వారు రిపోర్ట్‌ కోసం సోమవారం రావాల్సిందే. పరీక్షల్లో తప్పుడు రిపోర్టు వస్తున్నట్లు రోగులు చెబుతున్నారు. మెడాల్‌ రిపోర్టును ఆస్పత్రిలోని డాక్టర్లే విశ్వసించడం లేదంటే ఆశ్చర్యం కలుగక మానదు.

ఈశ్వరరెడ్డినగర్‌కు చెందిన నవీన అనే మహిళ వారం రోజుల క్రితం ప్రసవం కోసం జిల్లా ఆస్పత్రికి వచ్చింది. రక్త పరీక్ష చేయగా ఆమెకు రక్తం 7 గ్రాములు ఉన్నట్లు మెడాల్‌ రిపోర్టు వచ్చింది. దీంతో నర్సులు రక్తం తక్కువగా ఉందని, వెంటనే బయటి ఆస్పత్రులకు తీసుకొని వెళ్లాలని వారిపై ఒత్తిడి చేశారు. రక్తం ఎక్కించుకుంటామని చెప్పినా వారు వినిపించుకోలేదు. దీంతో చేసేదేమి లేక వారు రాత్రి సమయంలో గాంధీరోడ్డులోని ఒక ప్రైవేట్‌ ఆస్పత్రికి వెళ్లారు. సిజేరియన్‌ చేసే ముందు ఆస్పత్రి ల్యాబ్‌లో రక్త పరీక్ష చేయగా 9 గ్రాములు ఉన్నట్టు తేలింది. 9 గ్రాములు ఉంటే ఆపరేషన్‌ చేయొచ్చని వైద్యులు తెలిపారు. కేవలం ఆస్పత్రిలో చేసిన రక్త పరీక్షలో తక్కువ గ్రాములు చూపించడం వల్లనే వారు ప్రైవేట్‌ ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చింది.



జిల్లా ప్రభుత్వాసుపత్రి

మైదుకూరు ప్రాంతానికి చెందిన 7 ఏళ్ల బాలుడికి జ్వరం రావడంతో తల్లి ఆస్పత్రికి తీసుకొని వచ్చింది. వైద్యుడి సూచన మేరకు రక్త పరీక్ష చేయించారు. మరుసటి రోజు రిపోర్టు పేపర్‌ను డాక్టర్‌ వద్దకు తీసుకొని వెళ్లగా 14.5 గ్రాములు రక్తం ఉందని చెప్పాడు. ఆశ్చర్యం వ్యక్తం చేసిన వైద్యుడు మళ్లీ పరీక్ష చేయించగా 9.5 గ్రాములు ఉంది. ఇలా నామమాత్రంగా రక్త పరీక్షలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆస్పత్రి అధికారులకు ఈ విషయం తెలిసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రక్త పరీక్షల్లో తేడాలు రాకుండా చర్యలు తీసుకుంటాం



రక్తపరీక్షల రిపోర్టును వెంటనే పేషెంట్‌కు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. తేడాలపై విచారణ చేయిస్తాను. సీబీపీ రక్త పరీక్షలో మాత్రం కొంత వ్యత్యాసం ఉంటుంది. ఆస్పత్రిలో దళారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటాం.

- లక్ష్మీప్రసాద్‌, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌

మధుమేహ వ్యాధి గ్రస్తులకు నరకం..

జిల్లా ఆస్పత్రికి రోజు సుమారు 70–80 మందికి పైగా షుగర్‌ వ్యాధి గ్రస్తులు పరీక్షలు చేయించుకోవడానికి వస్తుంటారు. వీరిలో కొందరు ఆర్‌బీఎస్‌ ఎక్కువగా ఉన్న వాళ్లు కూడా వస్తుంటారు. వీరికి ఉదయాన్నే పరీక్షలు నిర్వహించి వెంటనే రిపోర్టు ఇవ్వాల్సి ఉంది. అయితే అలా కాకుండా సాయంత్రమో, మరుసటి రోజో రమ్మని చెప్పడంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. షుగర్‌ వ్యాధిగ్రస్తుడికి ఆర్‌బీఎస్‌ 110 ఉంటే నార్మల్‌, కానీ 150– 180 ఉన్న వాళ్లు మాత్రం వెంటనే వైద్యుడిని సంప్రదించి మందులు వాడాల్సి వస్తుంది. ఆస్పత్రిలో రిపోర్టు కోసం మరుసటి రోజు రమ్మని చెప్పడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.ఎక్స్‌రే విభాగం పరిస్థితి కూడా అలాగే ఉంది. ఏదైనా యాక్సిడెంట్‌ జరిగి ఆస్పత్రికి వస్తే వెంటనే రిపోర్టు ఇవ్వాల్సిన సంబంధిత అధికారులు మరుసటి రోజు రమ్మని చెబుతున్నారు. టెక్నీషియన్‌ మాత్రం వెంటనే చూసి ఎక్స్‌రేలో ఏమీ లేదని కొందరికి చెబుతున్నాడు. కానీ రిపోర్డు వివరాలు తెలపాల్సింది మాత్రం వైద్యాధికారే. ఇలా ఎక్స్‌రే రిపోర్టు సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా జిల్లా ఆస్పత్రిలో నిర్లక్ష్యం రాజ్యం ఏలుతోంది. ఆ నిర్లక్ష్యమే ఒక్కోసారి పేదల ప్రాణాల మీదికి తెస్తోంది.

స్లాబ్ కూలి బేల్దారి దుర్మరణం


మృతి చెందిన నరసింహులు

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని వలసపల్లి గ్రామంలో ఇంటి పై స్లాబ్ కూలడంతో బేల్దారి దుర్మరణం చెందాడు. ఎర్రగుంట్లలోని శాంతినగర్‌లో నివాసం ఉండే పెద్ద నరసింహులు(35) బేల్దారిగా పని చేస్తూ జీవనం సాగించేవారు. ఆయనకు భార్యతోపాటు ఇద్దరు సంతానం ఉన్నారు. రోజూ మాదిరిగానే పనికి వెళ్లాడు. వలసపల్లిలో ఇంటికి ఇటీవల స్లాబ్ వేశారు. అందుకు ఉపయోగించిన కట్టెలు, చెక్కలను ఆయన ఊడదీస్తుండగా స్లాబ్ ఒక్క సారిగా ఊడి పడింది. అది నరసింహులు మీద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ–2 వీరబ్రహ్మం తెలిపారు.

మద్యం విక్రేత అరెస్ట్

సిద్దవటం : మండలంలోని పార్వతీపురం గ్రామానికి చెందిన రంగనాయకులును అక్రమ మద్యం కేసులో అరెస్టు చేశామని కడప ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్క్వాడ్ ఎస్‌ఐ సుధాసాగర్ రెడ్డి తెలిపారు. రంగనాయకులు ముమ్మడిగుంటపల్లె క్రాస్ రోడ్డు సమీపంలో ఆదివారం అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 9 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రంగనాయకులుపై కేసు నమోదు చేసి, సిద్దవటం ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌కు అప్పజెప్పామని ఎస్‌ఐ తెలిపారు. దాడుల్లో స్క్వాడ్ హెడ్ కానిస్టేబుళ్లు నారాయణరెడ్డి, రామచంద్రయ్య, సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లపాకలో విద్యార్థిపై దాడి


గాయపడిన బాలరాజు

తాళ్లపాక(రాజంపేట) : మండలంలోని తాళ్లపాక గ్రామంలో విద్యార్థి బాలరాజు సుబ్రమణ్యంరాజుపై అదే గ్రామానికి చెందిన గూడూరు జయసింహరాజు, లక్ష్మీనరసింహరాజు ఆదివారం దాడి చేశారు. బాలరాజు ఆ గ్రామ రహదారిలో ఆటోలో వెళుతుండగా జయసింహరాజు, లక్ష్మీనరసింహరాజు ఇంటి ముందు రాయి అడ్డుగా ఉంది. దానిని తీయాలని ఆయన చెప్పినందుకు వారు దాడికి పాల్పడటంతో తలకు తీవ్రగాయమైంది. సంబంధీకులు వెంటనే రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తీసుకెళతామని బంధువులు కోరగా వైద్యులు అనుమతించారు. పట్టణ పోలీసులు వచ్చి బాధితునిపై జరిగిన దాడికి సంబంధించిన వివరాలను సేకరించారు. వారు కేసును రాజంపేట రూరల్ పోలీసుస్టేషన్‌కు రెఫర్ చేయనున్నారు.

వర్షానికి కూలిన చౌడు మిద్దె


వి.కొత్తపల్లెలో కూలిన చౌడు మిద్దె

వేముల : మండలంలోని వి.కొత్తపల్లెలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి చౌడు మిద్దె కూలిపోయింది. ఇందులో పంట ఉత్పత్తులు ఉండటంతో తడిసిపోయి దెబ్బతినడం వల్ల రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన మంగపట్నం గంగమ్మ కుటుంబ సభ్యులు ఒక ఒక ఇంట్లో నివాసం ఉంటూ.. పంట ఉత్పత్తులను చౌడు మిద్దెలో వేసుకున్నారు. ఈ క్రమంలో చౌడు మిద్దె కూలడంతో 25 బస్తాల ధనియాలు, 20 క్వింటాళ్ల శనగలు తడిసిపోయాయి. దీంతో రూ.3 లక్షల మేర పంట నష్టం వాటిల్లింది. కూలిన మిద్దెను వీఆర్ఓ, ఆర్ఐలు పరిశీలించారు. తమకు పరిహారం అందించాలని బాధితులు కోరారు.

ఉద్రిక్తత

- గొరిగెనూరులో వినాయక విగ్రహ తరలింపులో గొడవ
- మంత్రి ఆది, పీఆర్ వర్గీయుల తోపులాట, వాగ్వాదం
- పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగిన వివాదం


విగ్రహ తరలింపును అడ్డుకోవడంతో మోహరించిన రామసుబ్బారెడ్డి వర్గీయులు


తమ వీధిలో నుంచి వెళ్లకూడదంటూ అడ్డుకుంటున్న మంత్రి ఆదినారాయణరెడ్డి వర్గీయులు


విగ్రహ తరలింపు నిలిచిపోయిన దృశ్యం

జమ్మలమడుగు/జమ్మలమడుగు రూరల్ :

మండల పరిధిలోని గొరిగెనూరు గ్రామంలో శనివారం వినాయక నిమజ్జనం సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రి ఆదినారాయణరెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గీయులు బాహాబాహీకి దిగడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గణనాథుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆదివారం నిమజ్జన కార్యక్రమం కావడంతో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గానికి చెందిన వారు గ్రామంలో వినాయకుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే తమ ఇళ్ల ముందు నుంచి వెళ్లవద్దంటూ మంత్రి ఆది వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో పీఆర్ వర్గీయులు పట్టువిడవకుండా తాము ఈ దారి మీదుగానే వెళ్తామని పేర్కొన్నారు. గతంలో కూడా ఈ రోడ్డు మీదుగానే తీసుకెళ్లామని, ఇప్పుడు ఎందుకు అడ్డుకుంటున్నారని వారు ప్రశ్నించారు. గ్రామంలో చందాలు వేసుకుని విగ్రహాన్ని కూర్చోబెట్టి ఉంటే తిరగనిచ్చే వారిమని ఆది వర్గీయులు అన్నారు. అలా కాకుండా సొంతంగా ఏర్పాటు చేసుకున్నారు కాబట్టి ఈ రహదారి మీదుగా వెళ్లనీయబోమంటూ వారు భీష్మించుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య కాసేపు వాగ్వివాదం, తోపులాట జరిగింది. రెండు వర్గాల వారి అనుచరులు మోహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

ఫిర్యాదు ఇస్తే కేసు నమోదు చేస్తాం

‘గ్రామంలో చిన్నపాటి ఘర్షణ జరిగింది. అయితే ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తాం’ అని సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా, ముందు జాగ్రత్త చర్యగా పోలీసు పికెట్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఇరు వర్గాల వారితో పోలీసులు చర్చలు జరిపి..

కొంత మంది స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్, రూరల్ సీఐ ఉమామహేశ్వరరెడ్డి ఎస్‌ఐ మియ్యా హనుమంతు తమ సిబ్బందితో రంగ ప్రవేశం చేశారు. ఇరు వర్గాల వారితో మాట్లాడారు. వినాయకుడి విగ్రహాన్ని అక్కడి నుంచి వెనక్కి తరలించి ప్రధాన రహదారి మీదుగా నిమజ్జనానికి తీసుకెళ్లాలని చెప్పారు. అయితే పీఆర్ వర్గీయులు వెనక్కి తీసుకెళ్లే ప్రసక్తే లేదని చెప్పారు. చాలా సేపు చర్చలు జరిపిన తర్వాత సమస్య ఓ కొలిక్కి వచ్చింది. చివరకు విగ్రహాన్ని వెనక్కి తీసుకెళ్లి ప్రధాన రహదారి మీదుగా నిమజ్జనానికి తరలించారు. అయితే అందరూ వెళ్లిపోతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇటుకను వేయడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించి, అందరూ అక్కడి నుంచి వెళ్లేలా చర్యలు తీసుకోవడంతో గొడవ సద్దుమణిగింది.

పండగలు వస్తే ఘర్షణలేనా!

గ్రామంలో ఏ చిన్న పండగ వచ్చినా ప్రశాంతంగా చేసుకునే పరిస్థితులు లేవని గ్రామస్తులు వాపోతున్నారు. ఇరు వర్గాల మధ్య సాధారణ ప్రజలకు మనశ్శాంతి లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వీరేష్ (ఫైల్), మృతి చెందిన వీరేష్


కోర్లకుంట(ఓబులవారిపల్లె) : మండలంలోని కోర్లకుంట సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ప్రమాదంలో గుజ్జల వీరేష్(33) దుర్మరణం చెందాడు. ఎస్‌ఐ ప్రదీప్ నాయుడు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మంగంపేట ఆర్ఆర్ సెంటర్ గ్రామానికి చెందిన గుజ్జల వీరేష్ కోర్లకుంట గ్రామంలో పెయింటింగ్ పని పూర్తి చేసుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరాడు. సంజీవపురం సాంఘిక గురుకుల పాఠశాల సమీపానికి రావడంతో కడప వైపు వెళుతున్న కారు ఢీకొంది. దీంతో అతను ఎగిరి పక్కకు పడ్డాడు. మరో కారు అతనిపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద స్థలానికి సీఐ సాయినాథ్ చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరేష్‌కు భార్య వీరనాగమ్మ, ఐదేళ్లు కలిగిన ఒక కుమార్తె, కుమారుడు (కవలలు) ఉన్నారు. గుత్తి నుంచి మంగంపేటకు కూలీ పనుల కోసం వచ్చి ఇక్కడే స్థిర పడినట్లు గ్రామస్తులు తెలిపారు. వీరేష్ మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

బైక్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి...


మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

రాజంపేట : రాజంపేట శివారులోని తిరుమల వైన్స్ షాపు, వై జంక్షన్ మధ్యలో శనివారం అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్‌ఐ మహేశ్‌నాయుడు ఆదివారం తెలిపారు. బైకు ఢీకొని గాయాల బారిన పడిన అతన్ని రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు చెప్పారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని ఆయన తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియలేదని పేర్కొన్నారు. మృతదేహాన్ని సంబంధీకులు గుర్తించేందుకు వీలుగా పీఎం గదిలో ఉంచామని వివరించారు.

భవిష్యం



మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.

మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

సైబర్ ఎథిక్స్‌పై జాతీయ సదస్సు

పులివెందుల టౌన్ :

స్థానిక లయోలా పాలిటెక్నిక్ (వైఎస్ఆర్ఆర్) కళాశాలలో సైబర్ ఎథిక్స్‌పై జాతీయ సదస్సు నిర్వహించారు. సదస్సులో రిసోర్స్ పర్సన్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జేవియర్ రెగ్స్ సైబర్ ఎథిక్స్‌పై ఎన్నో విషయాలు తెలియజేశారు. అందులో భాగంగా ఇంటర్నెట్‌లో ఉండే లాభనష్టాలు, దాన్ని ఏవిధంగా వినియోగించాలి, ఇంటర్నెట్‌ను సద్వినియగంగా వినియోగించుకోకపోవడంవల్ల కలిగే నష్టాల గురించి సదస్సు ద్వారా వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి పలు కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ హాజరయ్యారు.



హాజరైన ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ (ఇన్‌సెట్) సదస్సులో మాట్లాడుతున్న జేవియర్ రెగ్స్

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్

కడప రూరల్ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వండాడి వెంకటేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం గుంటూరులో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకం పట్ల వెంకటేశ్ సంతోషం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు వెంకటేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

బాలలకు పద్యార్చన పోటీలు

కడప కల్చరల్ : గిడుగురామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఈనెల 29న సాయంత్రం 6 గంటలకు నగరానికి చెందిన విద్యార్థులకు పద్యార్చన పోటీలు నిర్వహిస్తామని కొండూరు పిచ్చమ్మ వెంకట్రాజు స్మారక సంస్థ అధ్యక్షులు కొండూరు జనార్దన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కవిత, విద్య సాంస్కృతిక సేవా సంస్థ, జానమద్ది సాహితీపీఠం, డాక్టర్ భూతపురి సుబ్రమణ్యశర్మ మెమోరియల్ ట్రస్టులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. నగరానికి చెందిన 6,7, 8 తరగతుల విద్యార్థులకు పద్యాలను అప్పజెప్పే పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇందులో విద్యార్థులు తమకు నచ్చిన ఏవైనా ఐదు పద్యాలను చెప్పాల్సి ఉంటుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

మిలియన్ మార్చ్‌కు తరలిరండి

కడప ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పింఛన్ పథక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడ కేంద్రంగా సీపీఎస్ రద్దు కోసం మిలియన్ మార్చ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఏపీసీపీఎస్ఈఏ అధ్యక్షుడు ఎస్ఆర్‌వీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు మిలియన్ మార్చ్‌కు తరలిరావాలన్నారు. 2004 తర్వాత ఉద్యోగ విధుల్లో చేరిన వారందరికీ సీపీఎస్ వర్తిస్తోందని దీన్ని రద్దు చేసుకుంటే తప్ప జీవితాల్లో ప్రశాంతత ఉండదన్నారు. జిల్లాలో సీపీఎస్ కింద ఉన్న 13 వేల కుంటుంబాల సభ్యులు తరలివచ్చి మిలియన్ మార్చ్‌న్ జయప్రదం చేయాలని కోరారు.

నేడు సీడీసీ అవినీతి వ్యవహారంపై నిరసన దీక్ష

వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల అఫిలియేషన్ ప్రక్రియలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై చర్యలు కోరుతూ సోమవారం నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మల్లెల భాస్కర్, జిల్లా కన్వీనర్ ఎం నాగార్జున తెలిపారు. వైవీయూలో వారు మాట్లాడుతూ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విశ్వవిద్యాలయాన్ని తప్పుదోవ పట్టించిన కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ర్యాలీ

కడప వైఎస్ఆర్ సర్కిల్ : జిల్లాలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్‌ను తెలంగాణ తరహాలో సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికునికి ఏదైనా ప్రమాదం సంభవించి మరణిస్తే రూ. 10 లక్షల నష్టపరిహారాన్ని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకావాన్ని కల్పించాలన్నారు. కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించి పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

30న ఐటీఐలో ప్రవేశానికి కౌన్సెలింగ్

కడప ఎడ్యుకేషన్: ప్రభుత్వ గురుకుల బాలికల పారిశ్రామిక శిక్షణ సంస్థలో వివిధ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 30వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ గురుకుల పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ విడత కింద ఈనెల 28 వరకూ దరఖాస్తులను ఆహ్వానించామన్నారు. డ్రాఫ్ట్‌మాన్ సివిల్ 2 సంవత్సరాలు, కంప్యూటర్ ఆపరేటర్ పోగ్రామింగ్ అసిస్టెంట్ 1 సంవత్సరం, డ్రెస్ మేకింగ్ 1 సంవత్సరం కోర్సులు ఉన్నాయన్నారు. బాలికలకు హాస్టల్‌తోపాటు వసతి, భోజన సదుపాయం ఉచితంగా కల్పించనున్నట్లు తెలిపారు.

అమృతేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పెన్నానది తీరంలోని అమృతేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో 2017–20 సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నామా రమేష్‌బాబు, ఉపాధ్యక్షుడిగా టంగుటూరు మారుతి ప్రసాద్, కార్యదర్శిగా గొర్లమందల సతీష్‌బాబు, సహాయ కార్యదర్శులుగా కామిశెట్టి నవీన్, అయ్యప్ప కృష్ణ, కోశాధికారిగా టీవీ సుబ్రమణ్యం, సహాయ కోశాధికారిగా గంగిశెట్టి ప్రసాద్, పీఆర్‌ఓ దారా సంతోష్, గౌరవ సభ్యులు చిప్పగిరి ప్రసాద్, మరో 30 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశ్యాన భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

వైఎస్ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం
31.1°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర


W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్




మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కడప అర్బన్- దుర్గాప్రసాద్ : 98496 52908 అగ్రికల్చర్- ప్రభాకర్‌రెడ్డి : 97053 47653, సెవెన్ రోడ్స్- ఫణి : 91775 86087, కార్పొరేషన్- కిశోర్ : 98666 38987, కల్చరల్- పవన్ : 98855 06765, స్పోర్ట్స్- నాగరాజు: 9059851188, రూరల్- విశ్వప్రసాద్: 9705347649, ఎడ్యుకేషన్ - యల్లారెడ్డి : 8008003074 కోటిరెడ్డి సర్కిల్-జయరాజ్:9010278698, వైఎస్‌ఆర్ సర్కిల్- కొండయ్య : 9866930982



వైభవం.. వినాయక నిమజ్జనం

విరివిగా అన్నదానాలు

కడప కార్పొరేషన్ : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి తరలించే క్రమంలో అన్ని వినాయక విగ్రహాల వద్ద అన్నదానాలు నిర్వహించారు. స్థానిక ఇందిరా సర్కిల్‌లో వైఎస్‌ఆర్ టీయూసీ నాయకుడు నాగరాజు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాన్ని మేయర్ సురేష్‌బాబు ముఖ్యఅతిథిగా ప్రారంభించగా, వైఎస్‌ఆర్ టీయూసీ నగర అధ్యక్షుడు జాషువా తదితరులు పాల్గొన్నారు. అలాగే నల్లరాతి మిద్దె వద్ద నిర్వహించిన వినాయకచవితి 11వ వార్షికోత్సవంలో మేయర్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆడిటర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆర్ బాబు, శ్రీనివాసరెడ్డి, గిరి, నరసింహా, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.



ఇందిరా సర్కిల్‌లో భక్తులకు భోజనం వడ్డిస్తున్న మేయర్ సురేష్‌బాబు

మట్టిపెద్దపులి వీధిలో..

స్థానిక మట్టిపెద్దపులి వీధిలోని వినాయకుని 18వ వార్షికోత్సవంలో వైఎస్‌ఆర్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి టీకే అఫ్జల్‌ఖాన్ ముఖ్య అతిథిగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురేంద్ర, నరేంద్ర, రామచంద్ర, సురేష్, అనిల్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కాలనీలో..

రామాంజనేయపురంలోని జర్నలిస్ట్ కాలనీలో పాత్రికేయుల వేతన కమిటీ సభ్యుడు సీ రాజారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నగరపాలక సంస్థ క్లర్కు కొండయ్య, ఆంజనేయులు, ఈశ్వరయ్య, వెంకటేష్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో..

కడప అగ్రికల్చర్ : చవితి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని ట్రాన్స్‌కో నిలయంలో వినాయకుడిని విద్యుత్ ఉద్యోగులు నెలకొల్పారు. శుక్ర, శనివారాల్లో పూజలు నిర్వహించి, అనంతరం ఆదివారం సాయంత్రం నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సీఈ శ్రీరాములు, ఎస్‌ఈ వెంకటస్వామి, డీఈలు రాజాగోపాల్‌రెడ్డి, శ్రీరామచంద్రమూర్తి, వెంకట సుబ్బయ్య, విగ్రహదాత ఏడీఈ వీరభద్రయ్య, అరుణ్‌కుమార్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వినాయకుడి గ్రామోత్సవం

కడప ఎడ్యుకేషన్ : వినాయక చవితి సందర్భంగా కడప పటేల్ రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న నేపథ్యంలో నిర్వహించిన గ్రామోత్సవం వైభవంగా సాగింది. డప్పు వాయిద్యాల మధ్య సందడిగా గణపతి ఊరేగింపు చేశారు. చిన్నారుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులు ఇంటింటికి కాయకర్పూరం సమర్పించి భక్తిని చాటుకున్నారు.



మట్టిపెద్దపులి వద్ద అన్నదానం చేస్తున్న అఫ్జల్‌ఖాన్



నిమజ్జన ఊరేగింపులో ట్రాన్స్‌కో అధికారులు



గ్రామోత్సవంలో వినాయకుడు

ఘనంగా వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు




అవినాష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మేయర్, ఎమ్మెల్యే

కడప కార్పొరేషన్ : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నగర అధ్యక్షుడు బీ నిత్యానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్‌బాషా ముఖ్యఅతిథులుగా బర్త్‌డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు వైఎస్ అవినాష్‌రెడ్డి మరిన్ని జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తుమ్మలకుంట శివశంకర్, బోలా పద్మావతి, పత్తి రాజేశ్వరి, టీపీ వెంకటసుబ్బమ్మ, రత్నకుమారి, పులి సునీల్, పాకా సురేష్, ఎంఎల్ఎన్ సురేష్, చైతన్య, షఫీ, రామలక్ష్మణ్‌రెడ్డి, శ్యాంసన్, చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

కడప ఎడ్యుకేషన్ : కడప అజాద్‌నగర్‌లోని బృందం వృద్ధాశ్రమంలో ఆదివారం ఎంఎం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ పీర్ ఆర్థిక సహకారంతో వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ పీర్ మాట్లాడుతూ వృద్ధ వయసులో తమ ఆరోగ్యాలను కూడా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖులు ఫరీద్, వృద్ధాశ్రమ మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



చీరలను పంపిణీ చేస్తున్న డాక్టర్ మహబూబ్ పీర్

ఆత్మజ్ఞానంతో సమస్యలు పరిష్కారం

కడప కల్చరల్ : ఆత్మజ్ఞానం ద్వారా మనం సృష్టించుకుంటున్న పలు సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చని తిరుపతి పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సీనియర్ మాస్టర్ ప్రసన్న పేర్కొన్నారు. నగర సమీపంలోని శ్రీ ఆంజనేయ పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ఆదివారం ఆ సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మజ్ఞానంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ధ్యానం, శాకాహారం ఆవశ్యకత, నిత్య జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి వివరించారు. ఆధ్యాత్మిక చింతన అనే మాత్రలతో ఎలాంటి వ్యాధినైనా నయం చేసుకోవచ్చని సూచించారు. తమ జీవితంలో జరిగిన పలు సంఘటనలను ఈ సందర్భంగా ఆమె ఉదహరించారు. డాక్టర్ ఊర్మిళాదేవి, జీవీ శేషారెడ్డి, పిరమిడ్ మాస్టర్లు ఓబయ్య, సుభాషిణి, జీఆర్ఎస్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, రెడ్డి లక్ష్మయ్య, రమణ తదితరులు కూడా మాట్లాడారు.

వైఎస్‌ఆర్ జిల్లా | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

శేష వాహనంపై శ్రీరంగనాథుడు



పులివెందుల టౌన్ : పట్టణంలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో నూలు పూజ పవిత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీరంగ నాథుడు శేష వాహనంపై నేత్రపర్వంగా తంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో అర్చకులు కృష్ణరాజే శ్వర్మ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉభయదారులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. నూలుపూజ పవిత్రోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే నూలుపూ జలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుం టున్నారు. సోమవారం సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

విద్యార్థులు, డ్వాక్రా మహిళలను ఇబ్బందిపెట్టడం తగదు



విలేకరులతో మాట్లాడుతున్న తులసిరెడ్డి

వేంపల్లె : రాష్ట్రానికి తొలిసారిగా ఉప రాష్ట్రపతి హోదాలో వెంకయ్య నాయుడు రావడం.. రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా స్వాగతించడం అభి నందనీయమని.. కానీ అందుకోసం పాఠశాలల, కళాశాలల విద్యా ర్థులను, డ్వాక్రా మహిళలను 23కి.మీ మేర గన్నవరం విమా నాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు 4గంటల పాటు నిలబెట్టి ఇబ్బందులకు గురిచేయడం తగదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకయ్యనాయుడు కూడా ఇటువంటి విధా నాలపై స్పందిస్తే బాగుంటుందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. కేంద్ర మంత్రిగా వెంకయ్య నాయుడు ఉన్నప్పుడు రాష్ట్రానికి చేసింది గోరంత.. చేయనిది కొండంత అని విమర్శించారు. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదాను తెప్పించడంలో విఫలమయ్యా రని తెలిపారు. కడప జిల్లాకు ఉక్కు ఫ్యాక్టరీ, నెల్లూరు జిల్లాలోని దువ్వరాజా పట్నం ఓడరేవును, విశాఖలో కొత్త రైల్వేజోన్ మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కేవలం ప్రచార ఆర్భా టాలకే తప్ప.. రాష్ట్రానికి మేలు చేసింది ఏమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ధృవకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, చెన్నకేశవ, డాక్టర్ సుబ్రమణ్యం, రామ చంద్ర, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న చిన్నారికి చేయూత




చెక్కును అందిస్తున్న దాత నరసింహారెడ్డి

జమ్మలమడుగు: బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ బెంగుళూరులో చికిత్స పొందు తున్న చిన్నారి నేహకు వైద్య ఖర్చుల నిమిత్తం పెద్దముడియం మండలం గుల్లకుంట గ్రామానికి చెందిన తేగులపల్లి అచ్చమ్మ సేవా సదన్ సంస్థ రూ.లక్ష చెక్కును వితరణ చేశారు. ఆదివారం గ్రామంలోని శివాలయంలో తేగులపల్లి అచ్చమ్మ ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ నరసింహారెడ్డి నేహ తండ్రి అనిల్‌కుమార్‌కు చెక్కు అందిం చారు. ఈ సందర్భంగా ఎన్జీఓ కడప ప్రతినిధి సురేష్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కోశాధికారి షేక్ హారూన్‌లు మాట్లాడుతూ ప్రమాదకర రోగాలతో బాధపడుతున్న చిన్నారు లకు తమవంతు బాధ్యతగా వారికి సాయం చేయడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేహకు వైద్యఖర్చుల నిమిత్తం ఎవరైనా దాతలు సాయం చేయదలిస్తే 8555850848 సెల్ నంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

చుక్కల చిక్కులు వీడాయి

- సాగుదారుడికి చుక్కల భూములపై హక్కులు
- ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తుకు అనుమతి
- ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం

చుక్కల భూములంటే ఎప్పుడూ చిక్కుముడే. ఇప్పటి వరకూ రైతులకు, అధికారులకు చుక్కలు చూపిస్తూ వచ్చిన ఈ చిక్కుముడి వీడనుంది. బ్రిటిష్ కాలంలో జరిగిన పొర పాటుకు సామాన్య రైతులు ఎదురుకొన్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. సరైన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే సాగు దారులకు అందే అవకాశం కల్పించింది. దరఖాస్తులను విచారించి ఆరునెలలో సంబంధిత రైతుకు అందేలా చర్యలు చేపట్టింది.



బద్వేలు:

చుక్కల భూములు త్వరలో రైతుల ఇలాఖాలోకి అధికారికంగా వచ్చి చేరను న్నాయి. ఇప్పటి వరకు చుక్కల భూమిని అనధికారికంగా తన ఆధీనంలోకి ఉంచు కొని రైతులు పంటలు పండిస్తూ వచ్చారు. స్పష్టమైన నిబంధనలు లేపోవడంతో అనేక ప్రాంతాల్లో వివాదాలు ఏర్పడ్డాయి. చివ రకు కొన్ని భూముల విషయంలో కోర్టు కే సుల వరకు వెళ్లాయి. ఈ నేపథ్యంలో ప్రభు త్వం చుక్కల భూమిని రైతులకు అందించే లా చర్యలు చేపట్టింది. సరైన ధ్రువీకరణ పత్రాలు ఉంటే తహసీల్దార్ వద్ద దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయన విచారించి జిల్లా కమి టీకి నివేదిక ఇస్తారు. ఈ నివేదిక ఆధారంగా విచారించి సంబంధిత రైతు అర్హుడని తెలితే అతనికే అప్పగిస్తారు. ఈ ప్రక్రియ అంత టినీ ఆరు నెలలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం జీఓ 210ని విడుదల చేసింది.

అనేక అక్రమాలు..

చుక్కల భూములకు రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవడం పెద్ద సమస్యగా ఉండేది. కొంతమంది రైతులు అధికారుల ను మచ్చిక చేసుకుని ఈ భూములు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుని వాటి పక్కన ఉన్న భూములను కొనుగోలు చేసి సాగు చేప ట్టారు. కొన్ని భూములతో పాటు చుక్కల భూములను ఆక్రమించేసి సాగు చేపట్టారు. ఇప్పటికే ఈ చుక్కల భూముల విషయమై అనేక ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వుతో చుక్కల భూములపై హక్కు వస్తే అనేక ప్రయోజనాలు కలుగు తాయి. ఈ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు, టైటిల్‌డీడ్ పొందవచ్చు. అధికారికంగా విక్రయాలు చేసుకోవచ్చు. భూసేకరణలో ప్రభుత్వం ఉపయోగించు కునే అధికారికంగా బదలాయింపు జరిగిన రైతుకు నష్టపరిహారం కూడా పొందే వీలు కలుగుతుంది.

భూమిని కేటాయించే విధానమిలా..

- రైతు తాను సాగు చేసుకుంటున్న భూమికి పక్కనే చుక్కల భూమి ఉంటే దాని మీద హక్కు పొందేందుకు మండలస్థాయి కన్వీనరుగా ఉండే తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలి.
- విచారణ అనంతరం ఏమైన సందేహాలుంటే సంబంధిత రైతుకు నోటీసులు జారీ చేస్తారు.
- నోటీసు అందుకున్న వారం రోజులలోపు రైతు తన వద్ద ఉన్న రికార్డులను తహసిల్దార్ వద్దకు తీసుకువచ్చి ధ్రువీకరించుకోవాలి.
- అనంతరం తహసిల్దార్ గ్రామం లో దండోరా వేయించి అభ్యంత రాలను స్వీకరిస్తారు. ఎటువంటి అభ్యంతరాలు లేకుంటే ఈ దర ఖాస్తును జిల్లా స్థాయి కమిటీకి పంపుతారు.
- జిల్లాస్థాయి కమిటీ ఈ దరఖాస్తు లను సమగ్రంగా విచారించి ఆరు నెలలలోపు రైతుకు పూర్తిస్థాయి హక్కులు అందేలా చర్యలు చేపడతారు.
- ఈ విచారణ విషయంలో అన్యాయం జరిగితే రైతు కోర్టుకు వెళ్లేందుకు కూడా అనుమతి కల్పించింది.
- చుక్కల భూములకు రాష్ట్రస్థాయి లో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సీసీఎల్ఏ) అప్పి లేట్ ఆథారిటీగా వ్యవహరిస్తారు.

టీడీపీ అక్రమాలను ఎదుర్కోవాలి

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి, ఎంపీ మిథున్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి

రైల్వేకోడూరు అర్బన్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అవినీతి అక్రమాలతో సంపాయించిన ధన బలాన్ని, అక్రమాలను ప్రజలు, కార్యకర్తలు ఎదుర్కోవాలని జిల్లా వైఎస్సార్ సీపీ జిల్లాఅధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక శ్రీనివాస కల్యాణ మంటపంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అధ్యక్షతన వైఎస్సార్ సీపీ నవరత్నాల అవ గాహన సదస్సులో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలను ప్రజల మద్దతుతో కాకుండా అక్రమార్జన, ధనబలంతో ఎదుర్కోవాలని కుట్రలు పన్నుతున్నాడని ప్రజలు, కార్యకర్తలు దీటుగా ఎదుర్కోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మో హన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వారు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో జరిగిన అభివృద్ధే తప్పా గ్రామాల్లో చంద్రబాబు చేసిందేమీలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అన్నిస్థానాల్లో విజయం సాధించేవిధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

ఆర్టీసీ ఆదాయం పెంచేందుకే పార్శిల్ సేవలు



ఆర్టీసీ పార్శిల్ విభాగ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీటీఎం నాగరాజు

బద్వేలు అర్బన్ : ఆర్టీసీ సొంతంగా నిర్వహిస్తున్న పార్శిల్ విభాగం ఆదాయాన్ని పెంచేందుకు ఎంత గానో ఉపయోగపడుతుందని ఆర్టీసీ చీఫ్ ట్రాఫిక్ మేనే జర్ కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ పార్శిల్ విభాగ కార్యాలయాన్ని ఆయన కష్టమర్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఏఎన్ఎల్ ఏజెన్సీ ద్వారా పార్శిల్ విభాగాన్ని నిర్వహిస్తుండేవారమని, అయితే ఆగస్టు 27వ తేదీకి ఏఎన్ఎల్ ఏజెన్సీతో అగ్రిమెంట్ పూర్తి కావడంతో ఇప్పటి నుంచి స్వతంత్రంగా ఆర్టీసీనే పార్శిల్ విభాగ సేవలను అందిస్తుందన్నారు. జిల్లా లోని 10 డిపోల్లో ఆర్టీసీ ఆధ్వర్యంలో పార్శిల్ విభాగ సేవలు ప్రారంభించామని తెలిపారు. ఆర్టీసీ పార్శిల్ విభాగంపై వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం పార్శిల్ సేవ లపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కృష్ణమూర్తి, డిపో మేనేజర్ రామసుబ్బయ్య, ఎన్జీవ పెద్దిరాజు, పొట్టి శ్రీరాములు సర్కిల్ వర్తక సంఘం అధ్యక్షులు జూటూ రినాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాలి

ప్రొద్దుటూరు : ప్రభుత్వం తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాలని తెలుగు భాషా పరిరక్షణ సంఘం సమన్వయకర్త ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. స్థానిక గీతాంజలి స్కూల్ లో ఆదివారం సాయంత్రం తెలుగు భాషా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా పరిరక్షణ సంబంధించి పలు తీర్మానాలు చేశారు. వ్యవహార భాషోద్యమ పిత గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి అయిన ఆగస్టు 29న ప్రభుత్వం అధికారికంగా తెలుగు భాషా దినోత్సవ వేడు కలను నిర్వహించాలని కోరారు. ప్రాచీన భాషా హోదా కలిగిన తెలుగు భాష పీఠాన్ని మైసూరు నుంచి వెంటనే తెలుగు రాష్ట్రాలకు తరలించాలని, నవ్యాంధ్ర ప్రదేశ్‌లో తెలుగు అకాడ మి, తెలుగు విశ్వవిద్యాలయం, సంగీత, నాటక అకాడమిలు ఏర్పాటు చేయచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో కవులు జింకా సుబ్రమణ్యం, బద్రిపల్లె శ్రీనివాసులు, పల్లా రామారావు, భాషోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.

జిల్లాలో ఓ మోస్తరు వర్షం

కడప అగ్రికల్చర్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ఆవర్తనం కారణంగా మూడు రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు సరాసరి 11.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కడపలో 16.2 మి.మీ, వల్లూరు 16.8, చింత కొమ్మదిన్నె 15.2,చెన్నూరు 7.8, ఖాజీపేట 4.14, కమ లాపురం 20.6, ఎర్రగుంట్ల 12.8, సంబేపల్లె 12.0, గాలివీ డు 9.4, రాజంపేట 5.2, నందలూరు 22.6, పెనగలూరు 15.8, రైల్వేకోడూరు 5.4, ఓబులవారిపల్లె 4.2, పుల్లంపేట 1.4, చిట్వేలు 7.0, పోరుమామిళ్ల 32.2, బి కోడూరు 32.4,బద్వేలు 29.0, గోపవరం 22.0, కలసపాడు 41.0, కాశినాయన 30.2, బి మఠం 32.4, సిద్దవటం 16.2, అట్లూరు 15.0, ఒంటిమిట్ట 25.2, జమ్మలమడుగు 12.2, మైలవరం 6.6, పెద్దముడియం 28.2, ప్రొద్దుటూరు 8.4, చాపాడు 6.4, దువ్వూరు 22.4, మైదుకూరు 14.2, రాజుపా లెం 33.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది.

కదులుతున్న తేనెతుట్టె..?

- కీలక దశకు చేరుకున్న అఫిలియేషన్‌ వ్యవహారం
- మరిన్ని కళాశాలలకు ‘నకిలీ’ మకిలీ
- సీడీసీ ప్రక్షాళనకు రంగం సిద్ధం..?



వైవీయూ ప్రధాన ద్వారం

వైవీయూ :

యోగివేమన విశ్వవిద్యాలయంలో అఫిలియేషన్‌ ప్రక్రియ చినికి చినికి గాలివానలా తయారైంది. అఫిలియేషన్‌ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాల తంతుపై పలుమార్లు ‘సాక్షి’లో కథనాలు రావడంతో విద్యార్థి సంఘాలు ఆందోళన బాటపట్టాయి. అదే సమయంలో కొన్ని కళాశాలలు నకిలీ ధృవపత్రాలతో అనుమతులు పొందాయన్న విషయం ఈనెల 9న ‘అఫిలియేషన్‌ ప్రక్రియలో ఫోర్జరీల కలకలం’ అనే వార్త ప్రచురితం కావడంతో ఒక్కసారిగా ప్రైవేట్‌ కళాశాలలు ఉలిక్కిపడ్డాయి. దీంతో విశ్వవిద్యాలయ అధికారులు నకిలీ ధృవపత్రాలు, ఫోర్జరీ పత్రాల విషయమై స్పందించి ఈనెల 31లోపు అన్ని ప్రైవేట్‌ కళాశాలలు తమకు చెందిన భూమి, భవనం కట్టిన స్థలానికి ఒరిజినల్‌ ఈసీని మీ–సేవ ద్వారా పొంది సీడీసీ కార్యాలయంలో అందజేయాలని కోరారు. దీంతో ప్రైవేట్‌ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల్లో గుబులు మొదలైంది. ఎక్కడెక్కడో తాకట్టు పెట్టిన పత్రాలను విడిపించుకోవడంతో పాటు ఒరిజినల్‌ డాక్యుమెంట్లు సిద్ధం చేయడంలో నిమగ్నమయ్యారు.

మరిన్ని కళాశాలలకు నకిలీ మకిలీ..?

ఇప్పటి వరకు ఓ రెండు మూడు కళాశాలల నకిలీ పత్రాలు మాత్రమే వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారం సైతం కళాశాలల యాజమాన్యాల మధ్య ఉన్న అవాంఛనీయమైన పోటీతోనే బయటకు పొక్కాయి. దీంతో ఓ వర్గం మరో వర్గానికి చెందిన కళాశాలలపై చర్యలు తీసుకునేలా కొందరిని ప్రోత్సహిస్తున్నారంటూ మరో వర్గం ఆరోపిస్తోంది. అయితే కేవలం రెండు మూడు కళాశాలలకే కాకుండా మరో 45కు పైగా డిగ్రీ కళాశాలకు సంబంధించి కూడా ఇలాగే నకిలీ ధృవపత్రాలు, కలర్‌ జిరాక్స్‌ల వ్యవహారం ఉందన్నది విశ్వవిద్యాలయ వర్గాల్లో జరుగుతున్న హాట్‌ టాపిక్‌. దీంతో కేవలం ఒక వర్గం కళాశాలలనే టార్గెట్‌ చేయకుండా అన్నింటిపై విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నది మరో వర్గం డిమాండ్‌.

సీడీసీలో ప్రక్షాళన..?

కాగా అఫిలియేషన్‌ ప్రక్రియ విశ్వవిద్యాలయానికి ఎక్కడా లేనన్ని తలనొప్పులు తెచ్చిపెట్టింది. ఈ వ్యవహారం ఏపీ ఉన్నత విద్యామండలి అధికారులతో పాటు మంత్రి గంటా దృష్టికి సైతం వెళ్లడంతో పాటు విద్యార్థి సంఘాలు సైతం సీడీసీ (కళాశాల అభివృద్ధి మండలి) అధికారులపై చర్యలతో పాటు నకిలీ ధృవపత్రాలు సమర్పించిన కళాశాలలపై చర్యలకు పట్టుపడుతుండడంతో అధికారులు సీడీసీని ప్రక్షాళన చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. దీంతో సీడీసీలోని ముఖ్య అధికారిని నేడో.. రేపో మార్చేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఆయన స్థానంలో తాను సూచించిన మరో ఆచార్యున్ని నియమించాలంటూ జిల్లాకు చెందిన మంత్రి సిఫార్సు చేసినట్లు సమాచారం. దీంతో అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

ప్రమాదంలో ఉర్దూ సంస్కృతి


సంఘీభావం తెలుపుతున్న ముస్లిం ప్రముఖులు

కడప కల్చరల్‌ : ప్రస్తుత సమాజంలో ఉర్దూ సంస్కృతి ప్రమాదంలో ఉందని పలువురు ముస్లిం ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక అల్మాస్‌పేట తాలింఖానా ఆవరణంలో ఆదివారం ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ‘ముస్లిం సమైక్య శంఖారావం’ పేరిట బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కడప శాసనసభ్యులు అంజద్‌బాషా, హిందూపురం మాజీ పార్లమెంటు సభ్యుడు కల్నల్‌ నిజాం, కర్నూలు మాజీ శాసనసభ్యుడు గఫూర్‌, ప్రొద్దుటూరు మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ ముక్తియార్‌ మాట్లాడుతూ ముస్లిం సమాజం ఆర్థిక, విద్య, సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింల సంస్కృతి, సంప్రదాయాలు, వేషభాషలు ముప్పులో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ముస్లింలంతా ఏకం కావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలను జాగృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నట్లు వారు వివరించారు. ముస్లిం ఐక్యవేదిక కన్వీనర్‌ డాక్టర్‌ గౌస్‌పీర్‌ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విద్యావేత్తలుగా ఎదిగినప్పుడే సమాజాభివృద్ధి

టీటీడీ బోర్డు సభ్యులు పుట్టా సుధాకర్‌ యాదవ్‌

కడప రూరల్‌ : ప్రతి ఒక్కరూ విద్యావేత్తలుగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని టీటీడీ సభ్యులు పుట్టా సుధాకర్‌ యాదవ్‌, భూసేకరణ స్పెషల్‌ కలెక్టర్‌ నాగేశ్వరరావు పేర్కొన్నారు. యాదవ కమ్యూనిటీ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు జీ నారాయణ యాదవ్‌ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వైఎస్సార్‌ మెమోరియల్‌ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం పదవ తరగతి, ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన యాదవ విద్యార్థులకు ఒకొక్కరికి రూ.2 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అలాగే వధూవరులకు వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు మాట్లాడుతూ పేదరికాన్ని విద్య అనే ఆయుధం ద్వారా జయించవచ్చన్నారు. ఆ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు జీ నారాయణ యాదవ్‌ మాట్లాడుతూ తమ అసోసియేషన్‌ 2012లో స్థాపించామని, అప్పటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ సేవలను మరింత విస్తృత పరిచేందుకు అసోసియేషన్‌ను రాయలసీమ యాదవ కమ్యూనిటీ వెల్ఫేర్‌ అసోసియేషన్‌గా మార్పు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల పదవీ విరమణ పొందిన పలువురు యాదవ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర కన్వీనర్‌ అవ్వారు మల్లికార్జున, మహాజన రాజ్యం పార్టీ జాతీయ అధ్యక్షుడు సంగటి మనోహర్‌, ఆ అసోసియేషన్‌ నాయకులు చెన్నయ్య యాదవ్‌, జయరాం, రెడ్డెప్ప పాల్గొన్నారు.

విలేకరులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి


మంత్రి సోమిరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న జర్నలిస్టు యూనియన్‌ నాయకులు

కడప రూరల్‌ : చెన్నూరు మండల విలేకరులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీ ఎడిటర్స్‌ జర్నలిస్టు అసోసియేషన్‌ రాష్ట్ర అధ్యక్షులు సీ సూర్య నారాయణ డిమాండ్‌ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ చెన్నూరు మండలంలో సాక్షి, ఈనాడు విలేకరులుగా పనిచేస్తున్న సోమా పాలకొండ్రాయుడు, ఇట్టెం మల్లికార్జునలపై స్థానిక నేతలు కొంతమంది దాడి చేసి తీవ్రంగా గాయపరచడం దారుణమన్నారు. ఒక కార్యక్రమానికి సంబంధించి అపోహలకులోనై స్థానికుల ముసుగులో కొంతమంది అరాచక శక్తులు విలేకరులపైనే దాడులకు తెగబడడం తగదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆ శక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో ఆ అసోసియేషన్‌ నాయకులు పాల్గొన్నారు.

ఉపేంద్రకు డాక్టరేట్‌ ప్రదానం



వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పరిశోధక విద్యార్థి జీ ఉపేంద్రకు విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ ప్రదానం చేసింది. తెలుగు శాఖ సహాయ ఆచార్యులు పీ రమాదేవి పర్యవేక్షణలో ‘ఒక దశాబ్దపు రాయలసీమ కథలు–ఒక పరిశీలన (1981–90)’ అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ ప్రదానం చేశారు. ఆయకు డాక్టరేట్‌ రావడం పట్ల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలిపారు.

బీమా పాలసీలపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలి


సంతకాలు సేకరిస్తున్న ఎల్‌ఐసీ ఉద్యోగ సంఘ నాయకులు

కడప కల్చరల్‌ : జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలని డిమాండ్‌ చేస్తూ, ఇందుకు నిరసనగా దేశ వ్యాప్త ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు కడప ఎల్‌ఐసీ ఉద్యోగుల సంఘం నగరంలో సంతకాల సేకరణ రెండవరోజు ఆదివారం కూడా చేపట్టింది. మూడు ప్రాంతాల్లో సంఘం ప్రధాన కార్యదర్శి ఏ రఘునాథరెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకుడు వీహెచ్‌ నెల్సన్‌, శ్రామిక మహిళా కన్వీనర్‌ పారిజాతమ్మ స్థానిక సీఎస్‌ఐ హైస్కూలు, జియోన్‌ కళాశాల, బీకేఎం వీధిలోని షాపింగ్‌ కాంప్లెక్స్‌లో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీని ఉద్దేశించిన మెమోరాండంపై 605 మంది నుంచి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో యూనియన్‌ డివిజన్‌ నాయకుడు రఘు, శ్రామిక మహిళా నాయకురాలు వై శ్రీవాణి, పద్మావతి, వసుంధర, చంద్రకళ, స్వర్ణకుమారి, డీఓ యూనిట్‌ నాయకులు అవధానం శ్రీనివాస్‌, పీరయ్య, నరసయ్య, శ్రీనివాసకుమార్‌, పీఅండ్‌జీఎస్‌ యూనిట్‌ నాయకులు కల్యాణ్‌కుమార్‌, దావూద్‌బాషా పాల్గొన్నారు.

వైఎస్‌ హయాంలోనే జిల్లా అభివృద్ధి


దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్‌ సీపీ మహిళా నాయకురాలు బోలా పద్మావతి

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖర్‌ రెడ్డి హయాంలోనే జిల్లా అభివృద్ధి జరిగిందని వైఎస్సార్‌ సీపీ మహిళా నాయకురాలు బోలా పద్మావతి పేర్కొన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలంటూ కోటిరెడ్డి సర్కిల్‌లో ఆర్‌సీపీ చేస్తున్న వంద రోజులు దీక్షలో భాగంగా ఆదివారం 52వ రోజు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖర్‌ రెడ్డి బ్రహ్మణీ స్టీల్‌ ఫ్యాక్టరీ తీసుకొచ్చారన్నారు. ఆయన మరణానంతరం వచ్చిన పాలకులు జిల్లాపై వివక్ష చూపుతూ అడ్డు చెప్పడం సరికాదన్నారు. వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఆనాడు విభజన చట్టంలో పేర్కొన్నా, నేడు అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా అమలుకు నోచుకోలేదన్నారు. జిల్లాలో అభివృద్ధి జరుగుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. జిల్లాలో అభివృద్ధి లేకుంటే రోజు రోజుకు ముఠా కక్షలు పెరిగి ఫ్యాక్షన్‌గా మారే అవకాం ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

‘సీమ’ సమస్యల్ని పరిష్కరించాలి


హాజరైన నాయకులు, కార్యకర్తలు (ఇన్‌సెట్‌) మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు గఫూర్‌

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌ : వెనుకబడిన రాయలసీమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్‌ డిమాండ్‌ చేశారు. నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేసిన పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో స్పష్టంగా తెలియజేసినా ఇంతవరకు అతీగతీ లేదన్నారు. కేంద్రంలో అధికారంలోవున్న బీజేపీ రాజ్యాంగ విలువలను మంటగలిపే రీతిలో వ్యవహరించడం దారుణమన్నారు. కార్మిక, ప్రభుత్వ, రైల్వే పరిశ్రమలను ప్రైవేటుపరం చేయడం, రక్షణ రంగాన్ని విదేశాలకు తాకట్టు పెట్టేలా మోదీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ‘సీమ’ ప్రాంతంలో శాశ్వతంగా కరువు నివారించాలంటే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రెండు విడతలుగా చేసి మూడో విడత గురించి టీడీపీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మండల, నియోజకవర్గ కేంద్రాల్లో సదస్సులు, సెమినార్లు, రౌండ్‌ టేబుల్‌ సమావేశాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నగర కార్యదర్శి రామ్మోహన్‌, పాపిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఐఎన్‌ సుబ్బమ్మ, దస్తగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగ ఒడికి

■ ఘనంగా వినాయకుడి నిమజ్జనం ■ గ్రామోత్సవంలో



తొండూరులో వినాయకుడిని ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



చిలంకూరులో ఆకట్టుకున్న కేరళ వాయిద్యం



వల్లూరులో...



దువ్వూరులో...



పులివెందులలో యువత కేరింత..



కడప నగరంలోని బచ్చుంపల్లె చెరువు వద్ద ఆదివారం లంబోదరుడి నిమజ్జన కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు



చిన్నమండెం: చాకిబండ చెరువులో వినాయకున్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు





కడప: బచ్చుంపల్లె చెరువులో గజాననుడి నిమజ్జనం



కడపలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకువస్తున్న విద్యార్థిని



ఆదిపూజల దేవుడు... ఆది
బొజ్జ గణపయ్య నిమజ్జనాన్ని ఆదివారం
శుక్రవారం పందిళ్లలో ఏర్పాటు చేసిన గణప
చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. జై బోల
అంటూ నినాదాలు చేశారు. చక్కభజనలు, బ్యాండుమేళాలు, భక్తి గీతాల
నిమజ్జనం జరిగింది. కడప నగరానికి సమీపంలోని పాతకడప చెరువుల
రాజంపేట బైపాస్‌రోడ్డులోగల బచ్చుంపల్లె చెరువులో
ఇర్కాన్ సర్కిల్‌లోని కేసీ కెనాల్, ఇంకొన్ని కుంటల్లోనూ వ
విస్తృతమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు. - కడప

● జానపదం



సిద్దవటం మండలంలో వినాయక నిమజ్జనం సందర్భంగా జానపదం ఝల్లుమన్నది.. కళాకారులు సాంప్రదాయ బద్ధంగా చెక్కభజనతో అలరించారు. - సిద్దవటం



రంగుల హరివిల్లు: చాపాడు మండలం చియ్యపాడులో చవితి వేడుకల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు



వెయ్.. చిందేయ్..: కడప నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా చిందేస్తున్న యువత

గణేషుడు...

...చిందేసిన యువత ■ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు


ప్రొద్దుటూరులో నిమజ్జనానికి తరలిన నేతాజీనగర్‌లోని గణనాథుడు


చాపాడు మండలంలోని కుందూ నదిలో ఏకదంతుడి నిమజ్జనం


కడప నగరంలో గణపతి నిమజ్జన కార్యక్రమంలో కేరళ సింగారి వాయిద్యం

...దంపతుల సుతుడు...
...భక్తులు జిల్లాలో ఘనంగా నిర్వహించారు.
...య్యల భారీ విగ్రహాలను
...లో గణేష్ మహరాజ్‌కీ....గణపతి బొప్ప మోరియా
...పనలు, యువకుల ఈలలు, కేరింతల మధ్య గణపతి
...లో అవసరమైన మేర నీరు లేకపోవడంతో అధికారులు
...తో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు.
...మధ్యాహ్నం నుంచి నిమజ్జనం చేశారు.
...కల్చరల్, ఫొటోలు: బెల్లం రవికుమార్


పెనగలూరు మండలంలోని ఎస్‌ఆర్ పురం వద్ద నున్న మడుగులో..




కడపలో మట్టి వినాయకుడిని తలపై పెట్టుకుని వస్తున్న విద్యార్థిని


పోరుమామిళ్లలో నిమజ్జనానికి తరలిన గణనాథుడి విగ్రహాలు


ముద్దనూరులో...


సిద్దవటంలో...


కడప నగరంలో ...


కడప నగరంలో వినాయక నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న డీఎస్పీ మాసుం బాషా, ఆర్డీఓ చిన్నరాముడు

● మహా ప్రసాదం


చిన్నమండెం మండలం కలిబండలో వినాయకుడి లడ్డూ వేలం నిర్వహించారు. 15 కిలోల లడ్డూ రూ.1.63 లక్షలతో స్థానికుడు ఏ.మల్లికార్జున దక్కించుకున్నాడు. - చిన్నమండెం (రాయచోటి రూరల్)


ఉల్లాసంగా.. : ప్రొద్దుటూరులో గణేషుడి గ్రామోత్సవం సందర్భంగా రంగులు చల్లుకుంటున్న మహిళలు


ఎవరు కొడతారో: ప్రొద్దుటూరులో వినాయక నిమజ్జనం సందర్భంగా ఉట్టి కొట్టే వేడుక తిలకిస్తున్న జనం

వాడివేడిగా టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం

- తమ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపణలు
- పార్టీలో గ్రూపులు ఉన్నాయని గగ్గోలు
- తమ్ముళ్ల మధ్య పరస్పర వాగ్వాదం



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కడప రూరల్ : జిల్లా ఇన్‌చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కడప ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం వాడివేడిగా సాగింది. కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల నుంచి ఇన్‌చార్జిలు, ఆ ప్రాంతాలకు చెందిన నేతలు హాజరయ్యారు. ఆ మేరకు పులివెందుల నుంచి సతీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, రాయచోటి నుంచి రమేష్‌రెడ్డి, బద్వేలు నుంచి ఎమ్మెల్యే జయరాములు, విజయ జ్యోతి, మైదుకూరు నుంచి పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు నుంచి వరదరాజులరెడ్డి, లింగారెడ్డి, రైల్వేకోడూరు నుంచి విశ్వనాథ నాయుడు, బత్యాల చెంగల్రాయులు, రాజంపేట నుంచి మాజీమంత్రి బ్రహ్మయ్య, జమ్మలమడుగు నుంచి మంత్రి ఆదినారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. కొన్ని అంశాలపై తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. సమాచారం మేరకు ఒక నియోజకవర్గానికి చెందిన నేత మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరినైనా గెలిపించాలంటే పార్టీ మొత్తం సమష్టిగా కృషి చేయాలి.. అయితే మా నియోజకవర్గంలో గ్రూపులు ఎక్కువగా ఉండడం, ఆ గ్రూపులను ప్రోత్సహించడం ఎంతవరకు సబబని నిలదీశారు. ఆ నియోజకవర్గానికి చెందిన మరో నేత మధ్యలో కల్పించుకుని గ్రూపుల్లేవని, కలిసికట్టుగానే పని చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా తాను ఏదైనా చేయడానికి తనకు ఏమంత ప్రాధాన్యత గల పదవి ఇచ్చారని తన మనసులో మాటను బయటపెట్టారు. అందుకు మంత్రి సోమిరెడ్డి కల్పించుకుని నువ్వు అలా మాట్లాడడం తగదు.. నీకు ఆ పదవి ఇవ్వడమే గొప్ప అని నిర్మోహమాటంగా బదులిచ్చారు. అలాగే ఒక ప్రముఖ పుణ్యక్షేత్రంగల నియోజకవర్గానికి చెందిన నాయకుడు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో ఏనాడో వేసిన రింగ్‌రోడ్లు, అప్పుడు వేసిన రోడ్లు, ఏర్పాటు చేసిన లైట్లు తప్పితే ఇప్పుడు ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. అలాగే తనను స్థానికంగా ఎవరూ గుర్తించడం లేదని, చివరికి ఎస్ఐ కూడా పలకడం లేదని వాపోయినట్లు తెలిసింది. అందుకు మంత్రి సోమిరెడ్డి కల్పించుకుని కాసింత నవ్వుతూనే చాల్లేవయ్యా.. అంత పదవి అనుభవించావు.. ఆఖరికి ఎస్ఐ కూడా మాట వినలేదంటే ఎవరైనా వింటే నవ్విపోతారు.. చెప్పేదానికైనా ఒక అర్థం పర్థం ఉండాలంటూ బదులిచ్చారు. ఇంకొక జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పే ప్రముఖ నాయకుడు మాట్లాడుతూ పార్టీలో సీనియర్ కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, మొన్న వచ్చిన వారికే పట్టం కడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. అందుకు మధ్యలోనే కల్పించుకున్న ఓ ప్రముఖ నేత మాట్లాడుతూ ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు మనకు ఓట్లు–సీట్లే ప్రధానం.. అలాంటి నాయకులకు ప్రాధాన్యత ఇస్తానని ఏనాడో చెప్పారని గుర్తు చేశారు. దీంతో ఆ నాయకుడు కిమ్మనకుండా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా ఒక జిల్లా అధికారి తీరుపై సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న నేతలంతా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో దక్షిణం వైపున గల నియోజకవర్గానికి చెందిన ఇటీవల టీడీపీలో చేరిన ఒక నాయకుడు కల్పించుకుని ఆ అధికారి ఉండాల్సిందేనని బదులిచ్చారు. అందుకు ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆగ్రహించినట్లు తెలిసింది. అందుకు ఆ నాయకుడు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా చాల్లేవయ్యా.. నీవెపుడు నియోజకవర్గంలో ఉంటున్నావని.. 24 గంటలు తిరుపతిలోనే ఉండి నీ పనులు చూసుకుంటున్నావని ఎద్దేవా చేశారు. అలాగే ఉత్తర ప్రాంత నియోజకవర్గానికి చెందిన ఒక నేత తాను ప్రజాప్రతినిధిగా ఉంటునప్పటికీ ఎవరూ గుర్తించడం లేదని, తన అభిప్రాయాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఏకరువు పెట్టారు. అలాగే పలు నియోజకవర్గాలకు చెందిన నేతలు తమ ప్రాంత అభివృద్ధిపై తీవ్ర అంసతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు మనం ఎన్నో వాగ్దానాలు చేశాం.. వాటిల్లో చాలా వాటిని నామమాత్రంగానైనా అమలు చేయలేదు.. దీనిపై ప్రజలు నిలదీస్తున్నారు.. తాము ఏమని సమాధానం చెప్పాలని వాపోయారు. అందుకు బదులుగా మంత్రి సోమిరెడ్డి కొన్నింటికి సమయస్ఫూర్తిగా సమాధానమిచ్చారు. మరికొన్నింటిపై దాట వేశారు. ఇంకొన్నింటికి కాలమే సమాధానం చెబుతుందన్నట్లుగా మౌనం పాటించారు. మొత్తం మీద టీడీపీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం వాడివేడిగా కొనసాగినట్లుగా తెలిసింది.

రైతు రుణమాఫీకి త్వరలో రూ. 3600 కోట్లు విడుదల

కడప రూరల్ : రైతు రుణమాఫీకి సంబంధించి మూడో విడతగా త్వరలో రూ. 3600 కోట్లను విడుదల చేయనున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ వేరుశనగ పంటకాలం ముగిసినందున దానికి ప్రత్యామ్నాయంగా వంద శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తామన్నారు. జిల్లాలో నీరు–ప్రగతి ద్వారా 1.28 లక్షల హెక్టార్ల సాగుకుగాను ఇప్పటివరకు 77,720 హెక్టార్లలో సాగైందన్నారు. వచ్చేనెల 10 నుంచి గడప గడపకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు సీఎం రమేష్, జిల్లా పరిశీలకులు దొరబాబు, నాయకులు పుత్తా నరసింహారెడ్డి, సతీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, పుట్టా సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుల చిచ్చుకు కారణం ప్రభుత్వమే

- ప్రొఫెసర్ అంజయ్య



మాట్లాడుతున్న ప్రొఫెసర్ అంజయ్య

ప్రొద్దుటూరు : ఎన్నికల్లో తమ పబ్బం గడుపుకొనేందుకు ప్రభుత్వాలే విభజించు పాలించు పద్ధతిలో కుల సంఘాల ద్వారా లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్.అంజయ్య పేర్కొన్నారు. ప్రొగ్రెసివ్ ఫోరం ఆధ్వర్యంలో ఫోరం గౌరవాధ్యక్షుడు బి.రామయ్య అధ్యక్షతన ఆదివారం తల్లంసాయి రెసిడెన్సిలో పూలే, అంబేడ్కర్ ఆలోచన విధానాలపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంజయ్య మాట్లాడుతూ ఇందులో భాగంగానే ప్రభుత్వాలు కులాల పేరుతో కార్పొరేషన్లు ఏర్పాటు చేశాయని తెలిపారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం మంచి విధానం కానీ కులాలను ఏర్పాటు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో స్పష్టంగా కులసంఘాలు, మత పెద్దల ప్రభావం ఉందన్నారు. ఎవరైనా మాట్లాడితే కులాల ప్రసక్తి ఎత్తొద్దని, అణచివేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వాలు తాము మాత్రం కులాలను ప్రలోభ పెట్టి తమ పబ్బం గడుపుకొంటున్నాయని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ కుల నిర్మాలన జరగాలంటే కులం ఏ సంస్కృతిలో పుట్టింది, ఆ సంస్కృతికి మూలమైన భౌతిక పరిస్థితుల నిర్మూలనకు కుల నిర్మూలనను జోడించి కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య పాల్గొన్నారు.

జిప్సంతోనే వేరుశనగలో అధిక దిగుబడి

- గింజలో నూనె శాతాన్ని పెంచుతుంది
- కాయకుళ్లు తగ్గుతుంది

కడప అగ్రికల్చర్ :

జిల్లాలో వేరుశనగ పంటలో అధిక దిగుబడి సాధించాలంటే స్థూల పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్‌తోపాటు సూక్ష్మపోషకాలైన కాల్షియం, గంధకం, జింక్ కూడా చాలా అవసరం. ప్రస్తుత ఖరీఫ్‌లో గత నెలలో సాగు చేసిన వేరుశనగ వివిధ దశల్లో ఉంది. కొన్ని ప్రాంతాల్లో పూత, పిందె దశలో ఉంది. పూత దశలో ఉన్న పంటకు జిప్సం వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ. వీరయ్య సూచిస్తున్నారు. వేరుశనగలో జిప్సం వాడితే వచ్చే ఉపయోగాలను ఆయన రైతులకు వివరిస్తున్నారు.

గింజశాతం పెంపు

వేరుశనగ పైరుకు ప్రధానంగా అవసరమైనవి కాల్షియం, గంధకం. ఈ రెండు పోషక పదార్థాలను కలిగిన ఏకైక పదార్థంగా పొడి రూపంలో ఉంటుంది. వేరుశనగ మొక్క తల్లి వేరు నుంచి అసంఖ్యాకంగా వచ్చే పిల్ల వేర్లు భూమిలో 10–20 సెంటీమీటర్ల లోతు వరకు పోతాయి. ఇవి విస్తరించే ప్రదేశాన్ని రూట్‌జోన్ అంటారు. వేరుశనగ కాయలు ఊరు ప్రదేశాన్ని ప్రూటింగ్ జోన్(5–10 సెంటీమీటరు) అని అంటారు. జిప్సంను ఎకరాకు 200 కిలోల చొప్పున పూత నుంచి ఊడలు దిగేటప్పుడు అనగా రెండవ కలుపు తీసే సమయంలో మొక్క మొదళ్ల దగ్గర వేయాలి. కలుపు తీసిన మట్టిని మొదలు వద్దకు ఎగదోయాలి. దీనివల్ల వేర్లు బాగా దిగుతాయి. మొక్క దృఢంగా ఉంటుంది. గింజలు కాయ నిండుగా ఉంటాయి. భూమిలో పైరుకు ఉపయోగపడే సూక్ష్మజీవుల వృద్ధికి కూడా ఈ జిప్సం సహాయ పడుతుంది. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు మొక్కలు తట్టుకోవడానికి కావాల్సిన శక్తిని కూడా కొంత మేర పెంపొందిస్తుంది. గింజలో నూనె శాతాన్ని పెంచుతుంది. ఉదజని సూచికను (క్షారత్వాన్ని) సరిదిద్దుతుంది. నేల స్వభావాన్ని బాగు చేస్తుంది. కాయకుళ్లు తెగులును కొంత వరకు తగ్గిస్తుంది.


బోరాన్‌ను పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయఖ జేడీ డి.ఠాకూర్ నాయక్

బోరాన్ ప్రాధాన్యం

బోరాన్ ప్రధానంగా అవసరమయ్యే సూక్ష్మపోషకం. మొక్కల పెరుగుదలలో, పోషకాలు, చక్కెర పదార్థాలను ఆకుల నుంచి కాయలకు అందించడంలో ఉపయోగ పడుతుంది. ఫలదీకరణం జరగడానికి, విత్తనం అభివృద్ధి చెందడానికి ఇది కీలకం. బోరాన్ లోపం ఇసుక కలిగిన తేలిక నేలల్లో ఎక్కువగా కనిపిస్తుంది. గింజ నాణ్యతకు చాలా అవసరం. వేరుశనగ కాండం, చీలికలు కలిగి ఉంటుంది. పంట దశలోనే కాక పంట కోసిన తరువాత కూడా కాండంపై చీలికలు స్పష్టంగా కనిపిస్తాయి.

1.బోరాక్స్: ఇందులో 11 శాతం బోరాన్ ఉంటుంది.

2.సోల్యూబోర్: దీనిలో 20 శాతం బోరాన్ ఉంటుంది. బోరాన్‌ను బోరాక్స రూపంలో 10 కిలోలను హెక్టారుకు ఆఖరి దుక్కిలో విత్తేటప్పుడు వేసుకుని ఉంటే మంచిది. దీనివల్ల మంచికాయ దిగుబడి, నాణ్యమైన కాయలు వస్తాయి.

పిచికారి పద్ధతులు

రైతులు ఏదేని పరిస్థితుల్లో విత్తే సమయంలో బోరాక్స్ వేయలేక పోయినట్లతై బోరాక్స్‌ను గానీ, సోల్యూబోరాన్‌ను గానీ మొక్కలపై పిచికారి చేయవచ్చు. వేరుశనగ పంట పూత దశలో (22–35 రోజుల వయస్సు)లో, ఊడలు దిగే సమయంలో రెండుసార్లు పిచికారి చేయాలి. 0.2 శాతం బోరాక్స్ అంటే 2 గ్రాముల బోరాక్స్‌ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాల్సి ఉంటుంది.

జింక్ కూడా అవసరమే

వేరుశనగకు కాల్షియం, గంధకంతోపాటు కావాల్సిన మరొక ముఖ్య సూక్ష్మపోషకం జింక్. ఇటీవల కాలంలో భాస్వరం ఎరువులు అధికంగా వాడటం వలన జింక్ లోపం కనిపిస్తుంది. జింక్ లోపముంటే వేరుశనగ ఆకులు చిన్నవిగా మారి గుబురుగా కనిపిస్తాయి. మొక్కలు గిడస బారి ఉంటాయి. ఆకు ఈనెల మధ్య భాగం పసుపు రంగులోకి మారుతుంది. ఈ లోపాన్ని సవరించడానికి ఎకరాకు 400 గ్రాముల జింక్ లోపమున్న నేలల్లో జింక్ సల్ఫేట్‌ను ఆఖరు దుక్కిలో వేసి కలియదున్నాలి. దీనివల్ల వేరుశనగలో అధిక దిగుబడులు సాధించవచ్చు.

ఇదీ చాలా ముఖ్యం

బోరాక్స్‌ను వేడినీటిలో కరిగించి మందు ద్రావణం తయారు చేసుకోవాలి. అంటే ఎకరాకు వేరుశనగ పంటకు పిచికారి చేయాలంటే 400 గ్రాముల బోరాక్స్ అవసరం. అప్పుడు 400 గ్రాముల బోరాక్స్‌ను లీటరు వేడి నీటిలో కరిగించి మందు ద్రావణం తయారు చేసుకుని దానిని ఒక ఎకరాకు సరిపడా 200 లీటర్ల నీటిలో కలుపుకుని (5 మిల్లీ లీటర్లను లీటరు నీటికి) పిచికారి చేయాలి.

సీసీ కెమెరా సాయంతో..


లక్ష్మీ నారాయణకు బంగారు ఆభరణాలను అప్పగిస్తున్న చిన్నచౌక్ పోలీసులు

పోయిన బంగారాన్ని గుర్తించిన పోలీసులు

కడప అర్బన్ :

కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్జీఓ కాలనీలో ఆదివారం ఉదయం అదే ప్రాంతానికి చెందిన రాయం లక్ష్మీనారాయణ బైక్‌పై వెళ్తూ బంగారు నగల బ్యాగ్‌ను పోగొట్టుకున్నాడు. అదే ప్రాంతంలో మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బంగారు నగల బ్యాగ్‌కు ఉన్న కొక్కెం ఊడిపోవడంతో ఎక్కడ పడిందో తెలియరాలేదు. వెంటనే బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. చిన్నచౌక్ సీఐ బి.రామకృష్ణ, ఎస్‌ఐ మోహన్ తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బ్యాగ్ పోయిన దగ్గర ఓ రిక్షా నడిపే వ్యక్తి దొరికిందని భావించి తన తోపాటు తీసుకుని వెళ్లాడు. ఆ విషయాన్ని సీసీ కెమెరాల పుటేజీల ద్వారా గమనించిన పోలీసులు వెంటనే రిక్షావాలను పట్టుకుని బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులోని బంగారు ఆభరణాలను సరి చూసుకుని బాధితుడు లక్ష్మీనారాయణకు పోలీసులు అప్పగించారు. బాధితుడు ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు.


వైభవంగా పవిత్ర సమర్పణ



యాగశాల పూజ నిర్వహిస్తున్న వేద పండితులు, వేదమంత్రాలు జపిస్తున్న అర్చకుడు

తాళ్లపాక(రాజంపేట) : తొలి వాగ్గేయకారుడు పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు జన్మస్థలిలో అన్నమయ్య పూజించిన చెన్నకేశవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా ఆదివారం పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలను చేపట్టారు. టీటీడీ అర్చకుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలను ఆలయ సంప్రదాయ ప్రకారం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతి నక్షత్ర పూజలు


ప్రత్యేక అలంకారంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు

పులివెందుల టౌన్ : స్థానిక ముద్దనూరు రోడ్డులోని వాసవీ కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వాతి నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనరసింహుని జన్మ నక్షత్రం అయినటువంటి స్వాతి నక్షత్రం రోజున స్వామిని దర్శించుకోవడం వల్ల సకల శుభాలు కలుగుతాయని ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలాచార్యులు తెలిపారు. సాయంత్రం ప్రాకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయం చుట్టూ ఊరేగింపు చేశారు.

అరటి రైతుకు మహర్దశ

- రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుకు సన్నాహాలు
- ఈ ఏడాది 10 వేల టన్నుల ఎగుమతికి ప్రోత్సాహం
- నేడు జిల్లాకు రానున్న కంపెనీల ప్రతినిధులు


జిల్లాలో సాగు చేసిన అరటి పంట

కడప అగ్రికల్చర్ : జిల్లాలోని అరటి రైతుకు మహర్దశ పట్టనుంది. అరటి పంటను ఎగుమతి చేసే దిశగా చర్యలు తీసుకోబోతున్నారు. అరటి రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి పంటను అన్ని కాలాల్లోనూ కొనుగోలు చేసేలా ఒప్పందాలు చేసుకోవడానికి సోమవారం జిల్లాకు పలు కంపెనీల ప్రతినిధులు వస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఉద్యాన శాఖ అధికారులు, నాబార్డు జీఎం, ఇతర అధికారులతో వారు సమావేశం కానున్నారు. అరటి పంటను కంపెనీలు సేకరించుకుని కొనుగోలు చేసి ఎగుమతి చేస్తాయి. దళారులు లేకుండా రైతుల నుంచి నేరుగా కంపెనీలు అరటి పంటను కొంటాయి. వైఎస్సార్ జిల్లా తోపాటు పొరుగునున్న అనంతపురం జిల్లాలోని తాడిపత్రిని ఈ అరటి క్లస్టర్‌లో చేర్చారు. నాణ్యతకు మారు పేరుగా పులివెందుల, రాజంపేట, తాడిపత్రి అరటి నిలిచిందని జిల్లా ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ వైవీఎస్ ప్రసాద్ 'సాక్షి'కి తెలిపారు. ఫ్యూచర్ గ్రూప్, ఐఎన్‌ఐ ఫామ్స్, అస్మితా ఫుడ్స్, సుమా ఆగ్రో, అమీషా ఫుడ్స్ దేశంలో అతిపెద్ద కంపెనీలని, వాటి ప్రతినిధులు ఇక్కడికి వచ్చి రైతులతో ఒప్పందం చేసుకుంటారని డీడీ తెలిపారు. ఆయా కంపెనీల వారు ఒక్కో రైతు వద్దకు పోయి అరటిని కొనుగోలు చేయాలంటే కష్టమైనందున ముందుగా.. రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు కావాలని కోరారని తెలిపారు. ఒక్కో సంఘంలో కనీసం 15–20 మధ్య రైతులు సభ్యులుగా ఉంటే బాగుంటుందని కంపెనీల ప్రతినిధులు ఈ ఏడాది జూన్‌లో కడపలోను, జూలై లో అనంతపురంలోను రైతులతో సమావేశాలు నిర్వహించి ఈ ప్రతిపాదన చేశారని పేర్కొన్నారు. పులివెందుల, రాజంపేట ప్రాంతాల్లో కనీసం 8 గ్రూపులు ఏర్పాటు చేయాలని తమను కోరినట్లు చెప్పారు. పంట ఏ రోజైతే కోత పెడతారో.. ఆ రోజు ఉన్న మార్కెట్ ధర ప్రకారం చెల్లిస్తామని అగ్రిమెంటు చేసుకుంటారని అన్నారు. ఈ ఏడాది 10 వేల టన్నుల అరటిని కొనుగోలు చేసేలా ఒప్పందం కుదుర్చుకొంటారని అన్నారు. అయితే కొందరు రైతులు ధర వద్దనే పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, దాన్ని నివృత్తి చేయడానికి, ఇతర విషయాలు మాట్లాడడానికి కంపెనీల వారు కడపకు వస్తున్నట్లు తెలిపారు.

బనానా కోల్డ్ చైన్ పైనా చర్చిస్తాం



జిల్లాలో సాగు చేసే అరటి పంటను బనానా కోల్డ్‌చైన్ పరిధిలోకి తెచ్చి రైతులను ప్రోత్సహించే దానిపైన కూడా చర్చిస్తామని డీడీ పేర్కొన్నారు. ప్రధానంగా కోల్డ్‌చైన్ అంటే అరటిని విడతల వారీగా సాగు చేసి పంట అంతా ఏడాది పొడవుగా అందించేలా చేయడం. దీనికిగాను రూ.20 కోట్ల నిధిని ఏర్పాటు చేస్తూ రెండేళ్ల కిందట రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)ను జిల్లా ఉద్యానశాఖ ప్రభుత్వానికి అందజేసింది. రెండేళ్లు దాటినా ఇప్పటికీ ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని డీడీ తెలిపారు.

– వైవీఎస్ ప్రసాద్,
డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఉద్యాన శాఖ

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న మేయర్ సురేష్‌బాబు

కడప కార్పొరేషన్ : కడప నగరం 4వ డివిజన్ పరిధిలోని ఫక్కీరుపల్లి ఎస్‌టీ కాలనీలో రూ.4లక్షల వ్యయంతో చేపట్టిన సిమెంటు రోడ్డు పనులకు ఆదివారం మేయర్ కే సురేష్‌బాబు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ కాలనీని అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేనందు వల్లే కడప నగరాభివృద్ధి కుంటుపడుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ సానపురెడ్డి శివకోటిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు మల్లికార్జున కిరణ్, బాబు, సల్మాన్, శ్రీనివాసులరెడ్డి, బాబురెడ్డి, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానంలో చేస్తున్న దృశ్యం

కడప ఎడ్యుకేషన్ : కడప నగరం విజయదుర్గాకాలనీ 4వ రోడ్డులో వినాయక చవితిని పురస్కరించుకుని ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం.. సోషల్ మీడియా

కడప ఎడ్యుకేషన్ : యువత సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలని ఎండగట్టేందుకు సోషల్ మీడియాని సాధనంగా వాడుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగదీష్ సూచించారు. బెంగళూరులో ఆదివారం నిర్వహించిన డీవైఎఫ్ఐ అఖిల భారత సోషల్ మీడియా వర్క్‌షాపులో ఏపీ రాష్ట్ర ప్రతినిధిగా ఆయన రిపోర్టు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని గద్దెనెక్కి, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా యువత ఉపాధికిచ్చే పరిశ్రమల్లో భాగంగా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇంటికో ఉద్యోగం, ప్రతి సంవత్సరం డీఎస్సీ అని చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వాల మోసాలకు ప్రతిగా యువత సోషల్ మీడియాని సాధనంగా వాడుకుని బుద్ధి చెప్పాలని సూచించారు.

నిమజ్జనానికి భారీ బందోబస్తు

కడప అర్బన్ : జిల్లా వ్యాప్తంగా వినాయకుడికి విగ్రహాల నిమజ్జనం ద్వారా ప్రజలు వీడ్కోలు పలికారు. మూడవ రోజు ఆదివారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాలు రాత్రి పొద్దు పోయేదాక కొనసాగాయి. నగరంలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన వినాయక విగ్రహాలను ముందుగానే సూచించిన విధంగా, కేటాయించిన రూట్‌లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి ఏర్పాట్లు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో, కడప ఆర్డీఓ చిన్న రాముడు, కడప డీఎస్పీ షేక్ మాసుం బాష, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ లోసారి సుధాకర్, షౌకత్ ఆలీ తమ సిబ్బంది సహకారంతో నగర శివార్లలోని బచ్చుంపల్లె చెరువులో నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే మార్గమధ్యంలో కూడా అడుగడుగునా కూడళ్లలోనూ ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఫాతిమా మెడికల్ కళాశాల వద్దనున్న కేసీ కెనాల్, విజయ దుర్గ కాలనీ వద్ద నున్న కేసీ కెనాల్ వద్ద నిమజ్జనం చేయించారు. ఆయా కార్యక్రమాల్లో సీఐలు టీవీ సత్యనారాయణ, దారెడ్డి భాస్కర్ రెడ్డి, మోహన్ ప్రసాద్, బీ రామకృష్ణ, ఎస్ఐలు పాల్గొన్నారు.

సమస్యల్లో ఎర్రముక్కపల్లె



విశ్వనాథపురం రైల్వేగేట్ వద్ద నిలిచిన మురుగునీరు



మురుగు కాల్వ నిండి రోడ్డు పైకి వస్తున్న మురుగు నీరు

- కాలువలు పొంగి రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు
- బ్రిడ్జి కింద నిలిచిన నీరు, వాహదారులకు తప్పని తిప్పలు

కడప వైఎస్ఆర్ సర్కిల్ :

నగరంలోని ఎర్రముక్కపల్లె సమస్యలపల్లెగా మారింది. నగరంలో ఉన్నప్పటికీ డ్రైనేజీ కాలువలు నిండి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తోందిది. విశ్వనాథపురం రైల్వేగేట్ నుంచి ఎర్రముక్కపల్లెకు అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరుతో పాటు మురుగు నీరు చేరింది. దీంతో ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఎర్రముక్కపల్లె నుంచి ఎస్వీ డిగ్రీ కళాశాలకు వెళ్లే రహదారిలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఈ సమస్య ఏళ్ల తరబడి వేధిస్తోంది. ఎర్రముక్కపల్లె ఉన్న కార్పొరేషన్ బోరు వద్ద పైపులైను ఏర్పాటుకు రోడ్లను తవ్వారు. అయితే తవ్విన రాళ్లను, మట్టిని తొలగించలేదు. ఇవి ప్రయాణికులకు అడ్డంగా మారాయి. వర్షాకాలంలో రోడ్లపై నీరు వెళ్లేందుకు మార్గాల్లేక అక్కడే నిల్వ ఉంటోంది. దీంతో దోమలు అభివృద్ధి చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఎస్వీ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో మురుగు నీరు తొలగించాలని, శాశ్వత మార్గం చూపాలని పలు మార్లు ప్రజలు కోరినప్పటికీ పట్టించుకున్న పాపానా పోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పదించి మురుగు నీరు నిలిచిన ప్రాంతాల్లో శుభ్రం చేయాలని కోరుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం



వర్షపు నీరు, మురుగు నీరు ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. విద్యార్థులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

\- వెంకటసుబ్బయ్య, స్థానికుడు

నేడు కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష

- ఉపాధ్యాయులు తరలిరావాలని ఎస్టీయూ పిలుపు



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎస్టీయూ నాయకులు

కడప ఎడ్యుకేషన్ : నిరంతరం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సర్వీస్ పింఛన్, కుటుంబ పింఛన్, పీఎఫ్ సౌకర్యాన్ని ఒక్క వేటుతో ప్రభుత్వం రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ కల్గించిందని ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు కార్యదర్శి సురేష్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరామయ్య పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం ఎస్‌టీయూ ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎస్టీయూ భవన్‌లో ఆదివారం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి బాల గంగిరెడ్డి, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ రవిశంకర్‌రెడ్డి, జిల్లా నాయకులు హైదరవల్లి, శంకరయ్య, సీపీఎస్ నగర కన్వీనర్ మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుభాష పరిరక్షణకు ప్రతిన బూనాలి

- నేడు గిడుగు జయంతి

కడప ఎడ్యుకేషన్ : తెలుగుబిడ్డ స్వర్గీయ గిడుగు వెంకటరామమ్మూర్తి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మాతృభాషాదినోత్సవాన తెలుగుభాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత తెలుగు రక్షణ వేదిక ప్రధాన కార్యదర్శి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు పిలుపునిచ్చారు. కవయిత్రి మొల్ల సాహిత పీఠం కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలుగువాడే తెలుగు భాషకు శత్రువుగా తయారయ్యారన్నారు. ఆంగ్ల భాషపై అతివ్యామోహం చూపడం వల్లే మాతృభాష నానాటికి అంతరిస్తూ విలువను కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగును పరిపాలనా భాషగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన ప్రశంసనీయమన్నారు. పురపాలికోన్నత పాఠశాలల్లో మాతృభాష మాధ్యమాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 14ను ప్రతి తెలుగుబాడు ఖడించాలన్నారు. ఈనెల 29 నుంచి పరిపాలన పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలన్నారు.

అందెల రవళి



శిల్పారామంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

కడప కల్చరల్ : కడప శిల్పారామం ఆదివారం చిన్నారుల ఆటపాటలతో మారుమోగింది. నగరానికి చెందిన సాయిరాం హైస్కూల్ విద్యార్థులు తమ కళా ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా జానపద గేయాలు, సంప్రదాయ నృత్యాలకు వారు తమ ప్రతిభ చూపి అలరించారు. పలు శాస్త్రీయ నృత్యాలకు సైతం ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమాలను శిల్పారామం ఏఓ ఖాదర్‌వలీ పర్యవేక్షించారు.

పాలకొండల్లో సందర్శకుల సందడి



జలపాతం కింద నిలబడి ఎంజాయ్ చేస్తున్న యువకులు

కడప వైఎస్ఆర్ సర్కిల్: నగర శివారులోని పాలకొండల్లో ఆదివారం సందర్శకుల సందడి నెలకొంది. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండపై నుంచి నీరు పడుతూ కనువిందు చేస్తున్నాయి. ఈ సందర్భంగా స్థానికులు తమ కుటుంబసభ్యులతో జలపాతాలను చూసేందుకు తరలివచ్చారు.

1న మిలియన్ మార్చ్

కడప ఎడ్యుకేషన్ : సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే మిలియన్ మార్చ్‌కు ప్రగతిశీల రాష్ట్రోపాధ్యాయ సంఘం తమ సంపూర్ణ మద్దతును తెలుపుతూ వేలాదిగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు లెక్కల జమాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీఎస్‌టీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ పీఆర్‌సీని ఇవ్వాల్సిన ప్రభుత్వం 10వ పీఆర్‌సీ గురించే పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 10వ పీఆర్‌సీని విడుదల చేయాలన్నారు. ఏపీ రెసిడెన్షియల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జోజిరెడ్డి మాట్లాడుతూ స్పెషల్ టీచర్స్‌కు నోషనల్ ఇంక్రిమెంట్స్ వెంటనే ఇవ్వాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించాలన్నారు. జూనియర్స్ లెక్చరర్స్, డిప్యూటీ డీఈఓల పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ రెండు విడతల డీఏను ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
1) మన్నార్ సింధుశాఖ
2) చిలకా సరస్సు
3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
4) గోదావరి డెల్టా

2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
2) నోరా దీవులు – కచ్ తీరం
3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం

3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
3) పులికాట్ సరస్సు
4) మన్నార్ సింధుశాఖ

4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
ii) సాగర్ b) కథియవార్ తీరం
iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
iv) బైసాలా d) గంగాడెల్టా
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-d, iii-a, iv-b
3) i-b, ii-d, iii-a, iv-c
4) i-c, ii-a, iii-d, iv-b

5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) కేరళ
3) గుజరాత్ 4) ఒడిశా

6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి

8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి

9. కింది వాటిలో సరికానిది ఏది?
1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి

10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
1) గంగా 2) కృష్ణా
3) సింధూ 4) బ్రహ్మపుత్ర

11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
2) తమిళనాడుకు తూర్పు వైపు
3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
4) ముంబైకి దక్షిణం వైపు

12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
3) కోకస్ జలమార్గం
4) సెయింట్ జార్జెస్ జలమార్గం

13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) అండమాన్ 2) నికోబార్
3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ

14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
1) ఎలిఫెంటా 2) నికోబార్
3) రామేశ్వరం 4) సాల్సెట్టి

15. కింది వాటిలో సరైంది ఏది?
1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ

16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
1) భారత్, పాకిస్తాన్
2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, మయన్మార్

17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
1) నర్మద 2) తపతి
3) కృష్ణా 4) ఇంద్రావతి

18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) పైకారా జలపాతం – కావేరి నది
2) కుంతాల జలపాతం – కడెం నది
3) డుడుమా జలపాతం – వంశధార నది
4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది

19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
1) మహానది 2) కావేరి
3) కృష్ణా 4) నర్మద

20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
జలపాతం నదులు
i) జోగ్ a) సువర్ణరేఖ
ii) యెన్నా b) కావేరి
iii) శివసముద్రం c) కృష్ణా
iv) హుండ్రు d) శరావతి
1) i-d, ii-a, iii-b, iv-c
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-b, ii-a, iii-d, iv-c

21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) బిహార్
3) జార్ఖండ్ 4) కర్ణాటక

22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
3) జొరసొప్పా – కర్ణాటక
4) చిత్రకూట్ – ఛత్తీస్‌గఢ్

23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) మహారాష్ట్ర



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్
2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
4) కర్ణాటక

25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) మహారాష్ట్ర 4) కేరళ

26. కింది వాటిలో సరికానిది ఏది?
1) మెరీనా బీచ్ – తమిళనాడు
2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్

27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
i) అర్జున a) కేరళ
ii) చెరాయ్ b) గోవా
iii) శంకరపూర్ c) గుజరాత్
iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-d, ii-a, iii-b, iv-c
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-a, iii-d, iv-c

28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) గోవా
3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక

29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) అండమాన్ దీవులు
2) నికోబార్ దీవులు
3) లక్షదీవులు 4) మాల్దీవులు

31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
1) గంగా డెల్టా 2) లక్షదీవులు
3) అండమాన్ దీవులు
4) ముంబైకి దక్షిణంగా

32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
1) తమిళనాడు 2) కేరళ
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు

34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
3) మలబార్ తీరం
4) కోరమాండల్ తీరం

35. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కెనరాతీరం – కర్ణాటక
2) మలబార్ తీరం – కేరళ
3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్

36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) గోవా 4) తమిళనాడు

37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) తమిళనాడు 4) పుదుచ్చేరి

38. కింది వాటిలో సరైన జత ఏది?
1) కళింగ తీరం – ఒడిశా
2) కోరమాండల్ తీరం – తమిళనాడు
3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
1) 8 2) 9 3) 10 4) 11

41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) గుజరాత్

42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) కేరళ
3) గోవా 4) పశ్చిమ బెంగాల్

43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ

44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) తమిళనాడు
3) కేరళ 4) గోవా

45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
3) జైపూర్ 4) అజ్మీర్

46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
1) సాంబర్ 2) దాల్
3) లూనార్ 4) ఊలార్

47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
1) సాంబార్ 2) చిలకా
3) పులికాట్ 4) పుష్కర్

48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
1) రాస్ 2) సుహేళి
3) పిట్లీ 4) మినికాయ్

49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
1) భారత్, మయన్మార్
2) భారత్, మాల్దీవులు
3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, శ్రీలంక

50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
1) 12 నాటికల్ మైళ్లు
2) 120 నాటికల్ మైళ్లు
3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.

51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
1) ఉత్తర అండమాన్ దీవులు
2) లిటిల్ అండమాన్ దీవులు
3) గ్రేట్ నికోబార్ దీవులు
4) లక్షదీవులు

52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
1) ఉత్తర అండమాన్
2) మధ్య అండమాన్
3) దక్షిణ అండమాన్
4) కార్ నికోబార్

53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
3) దక్షిణ అండమాన్
4) మధ్య అండమాన్

54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \leq y$
c) If $x < y$ d) If $x \geq y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$

8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$


IBPS
RRB
Special
Quantitative Aptitude

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345 + ?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
$= 63 + 98 = 161$ ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
$\therefore$ Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
= 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
$\therefore 50\% \Rightarrow 141$
$\therefore 100\% \Rightarrow 141 \times 2 = 282$ ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x - 1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \leq y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$\underline{24x + 27y = 102}$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఉర్దూ సాహిత్యంలో ‘బరఖ్’ ముద్ర

కడప కల్చరల్ : జిల్లా ఉర్దూ చరిత్రలోనే కాకుండా రాష్ట్ర ఉర్దూ సాహిత్య చరిత్రలో కడపకు చెందిన బరఖ్ కడపవి తనదైన ముద్ర వేశారని వక్తలు కొనియాడారు. వసీల సంస్థ ఆధ్వర్యంలో స్థానిక షాహి దర్బార్ హోటల్‌లో నిర్వహించిన ముషాయిరా కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు బరఖ్ కడపవి సాహితీ సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే అంజద్‌బాషా మాట్లాడుతూ బరఖ్ ద్వారా జిల్లాకు ఉర్దూ పరంగా గొప్ప పేరు రావడం సంతోషదాయకమన్నారు. ఉర్దూ అకాడమి ఛైర్మన్ డాక్టర్ ఎండీ నౌమాన్ మాట్లాడుతూ ఉర్దూ బాష, సాహిత్య, సాంస్కృతిక వికాసానికి ఆయన ఎనలేని సేవలు అందించారన్నారు. రాష్ట్ర ఉర్దూ అంగన్‌వాడీ కేంద్రాల కోసం కృషి చేస్తామన్నారు. బరఖ్ పేరున రాష్ట్ర ఉర్దూ అకాడమి అవార్డును ఏర్పాటు చేయగలమన్నారు. వసీల సంస్థకు రాష్ట్ర ఉర్దూ అకాడమి పక్షాన రూ. 10 వేలు ఆర్థికసహాయం అందజేశారు. కర్నూలుకు చెందిన డాక్టర్ అబ్దుల్ హఖ్, ముజఫర్ షహమీరిలు మాట్లాడుతూ ఉర్దూభాషాభివృద్ధిలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లోగోలో ఉర్దూను చేర్చాలని, ఉర్దూ మహాసభలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు అమీర్‌బాబు, యూసఫ్ సఫీ, ఆచార్య ఖాసిం అలీఖాన్, నజర్‌లు మాట్లాడారు. అనంతరం జరిగిన ముషాయిరాలో రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన ప్రముఖ ఉర్దూ కవులు కవితాగానం చేశారు.

భారతీయుల ఆత్మభాష హిందీ



సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణ భారత హిందీ ప్రచారసభ శిక్షా పరిషత్ అధ్యక్షుడు పార్థసారథి

కడప ఎడ్యుకేషన్: హిందీ భారతదేశ జాతీయ భాషగానే కాకుండా భారతీయుల ఆత్మగా కూడా వెలుగొందుతోందని దక్షణ భారత హిందీ ప్రచారసభ శిక్షా పరిషత్ అధ్యక్షుడు పార్థసారథి అన్నారు. కడపలోని డీసీఈబీలో ఆదివారం జిల్లా హిందీ ప్రచారక్ మండలి అధ్యక్షుడు ఖాజాహుస్సేన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. హిందీభాషకు రోజురోజుకు ఆదరణ బాగా పెరుగుతోందన్నారు. దక్షణ భారతదేశ హిందీ ప్రచారసభ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు ప్రసంగిస్తూ హిందీ భాష ప్రచారంలో ఆంధ్ర రాష్ట్రంలో కడప జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. హిందీ ప్రచారసభ ఆంధ్ర, తెలంగాణ అధ్యక్షుడు ఓబయ్య మాట్లాడుతూ హృదయాలను కలిపే భాష హిందీ అని ఈ భాష ప్రచారానికి కడప జిల్లాలోని ప్రచారకుల కృషి ప్రశంసనీయమన్నారు. ఆత్మీయ అతిథి శతమానోత్సవ కార్యదర్శి పాండురంగారావు మాట్లాడుతూ వందేళ్ల చరిత్రగల హిందీ ప్రచారసభ సాధించిన విజయంలో కడప జిల్లా కృషి ప్రత్యేకమైనదన్నారు. అనంతరం హిందీ భాష ప్రచారానికి కృషి చేసిన ప్రచారక్‌లకు, హిందీ భాషలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందీభవన్ నిర్వాహకుడు ఫర్హాతుల్లా, హిందీ ప్రచారక్ కార్యదర్శి మధుసూదన్‌తోపాటు మండల ప్రచారకులు పాల్గొన్నారు.

చెలరేగిన చిత్తూరు

- అంతర్‌జిల్లాల అండర్ 16 క్రికెట్ పోటీలు ప్రారంభం
- భారీ స్కోరు దిశగా చిత్తూరు



తలపడుతున్న చిత్తూరు-పశ్చిమగోదావరి జట్లు



139 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన చిత్తూరు బ్యాట్స్‌మన్ సాత్విక్-అచ్యుతానంద

కడప స్పోర్ట్స్ :

అంతర్ జిల్లాల అండర్-16 క్రికెట్ పోటీల్లో భాగంగా కడప నగరంలోని వైఎస్ రాజారెడ్డి-ఏసీఏ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో చిత్తూరు జట్టు చెలరేగింది. ఆదివారం ప్రారంభమైన మ్యాచ్‌లో చిత్తూరు, పశ్చిమగోదావరి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన చిత్తూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. బరిలోకి దిగిన చిత్తూరు జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 82 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. జట్టులోని సాత్విక్ 76 పరుగులు, అచ్యుతానంద 66, గౌతమ్ 43 పరుగులు, కరణ్‌కన్నన్ 33 పరుగులు చేశారు. సాత్విక్, అచ్యుతానంద్‌లు 139 పరుగుల భాగస్వామ్యంతో చిత్తూరు భారీ స్కోరు దిశగా సాగుతోంది. పశ్చిమగోదావరి బౌలర్లు లిఖిత్‌సాయిరాజ్ 3, రూపేష్ 3, వినోద్‌వర్మ 2 వికెట్లు తీశారు. దీంతో తొలిరోజు మ్యాచ్ ముగిసింది.

బౌలర్ల విజృంభన..

కేఎస్ఆర్ఎం మైదానంలో నిర్వహించిన మరో మ్యాచ్‌లో నెల్లూరు-తూర్పుగోదావరి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన తూర్పుగోదావరి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 80.1 ఓవర్లలో 140 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులోని తరుణ్‌రాజ్ 32, భరద్వాజ్ 24 పరుగులు చేశారు. తూర్పుగోదావరి బౌలర్లు సూర్యచైతన్య 4, అచ్యుతవర్మ 4 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 5.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 4 పరుగులు మాత్రమే చేయగలిగింది. నెల్లూరు బౌలర్ ఫర్హత్ ఖాదరి 1 వికెట్ తీశారు. దీంతో తొలిరోజు ఆట ముగిసింది.

ఆధిక్యం దిశగా కృష్ణాజట్టు..

కేఓఆర్ఎం మైదానంలో నిర్వహించిన మరోమ్యాచ్‌లో కృష్ణా, విశాఖపట్టణం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన విశాఖ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కృష్ణా బౌలర్లు చక్కగా బౌలింగ్ చేయడంతో విశాఖ జట్టు 45.3 ఓవర్లలో 88 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులోని రాహుల్‌కుమార్ 36 పరుగులు, ధనరాజ్ 25 పరుగులు చేశారు. కృష్ణా బౌలర్లు మానస్ 3, చంటి 2, సుభాని 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణాజట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 83 పరుగులు చేసింది. జట్టులోని అనంత్ 33 పరుగులు, సుశాంత్‌నాయుడు 16, సుభాని 13 పరుగులు చేశారు. విశాఖ బౌలర్లు యోగేంద్ర నిఖిలేశ్వర్ 1, భార్గవ్ 1 వికెట్ తీశారు. దీంతో తొలిరోజు ఆట ముగిసింది.

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి

క్రీడా ప్రముఖుల సూచన





ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అతిథులు, హాకీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

కడప స్పోర్ట్స్ : ప్రపంచ హాకీ చరిత్రలో దేశానికి తిరుగులేని విజయాలందించిన మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని డీఎస్‌డీఓ ఎం.ఎస్. ఉమాశంకర్, జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. సుభాన్‌బాషా సూచించారు. ఆదివారం సాయంత్రం కడప నగరంలోని డీఎస్ఏ క్రీడామైదానంలో క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రీడాపోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించా రు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఎలాంటి సౌకర్యాలు లేనప్పటికీ ఉన్న సౌకర్యాలతోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి దేశానికి ఒలింపిక్స్‌లో పతకాలు తీసుకువచ్చిన క్రీడా కెరటం ధ్యాన్‌చంద్ అన్నారు. ప్రతి క్రీడలో ఎవరో ఒకరు గొప్ప స్థాయికి వెళ్లిన వారుంటారని.. అయితే ధ్యాన్‌చంద్ పోరాట పటిమను గుర్తించిన ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ క్రీడాదినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. క్రీడాకారులు వసతులు లేవు, సౌకర్యాలు లేవు అంటూ కూర్చోకుండా ఉన్నత లక్ష్యాలను సాధించేలా సాధన చేయాలన్నారు. చక్కటి సాధన చేస్తూ రాణించేవారికి దాతల సహకారం లభిస్తుందన్నారు. క్రీడల ద్వారా ఎందరికో ఉద్యోగ అవకాశాలు దక్కాయని.. కనుక క్రీడల్లో రాణించేలా రోజూ సాధన చేయాలన్నారు. క్రీడల్లో కోచ్ చెప్పిన మాట.. ఆడుతున్న మైదానం పట్ల గౌరవం, విశ్వాసం ఉండాలని సూచించారు. అనంతరం హాకీ, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాల్లో పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో కోచ్‌లు గౌస్‌బాషా, షఫీ, ఖాదర్‌మైనుద్దీన్, జనార్ధన్, డీఎస్ఏ సిబ్బంది అక్బర్‌బాషా, మార్కర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆరోగ్యమాత నవదినోత్సవాలు

కడప కల్చరల్ : కడప నగరం రైల్వేస్టేషన్ వద్దగల ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో మంగళవారం నుంచి నవదిన ఉత్సవాలను నిర్వహించనున్నామని ఆ క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ కన్నా జయన్న తెలిపారు. క్షేత్రంలోని నూతన చర్చి ఆవరణంలో ఆదివారం ఆయన ఉత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 5 గంటలకు విజయవాడ పీఠాధిపతులు తెలగతోటి జోసెఫ్ రాజారావు పతాకావిష్కరణ చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారన్నారు. సెప్టెంబరు 8వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులోభాగంగా మంగళవారం నుంచి సెప్టెంబరు 6వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 5.30 గంటలకు నవదిన ప్రార్థనలు, దివ్యబలిపూజ నిర్వహిస్తామన్నారు. సెప్టెంబరు 7న సాయంత్రం 5 గంటలకు మరియాపురం కథడ్రల్ చర్చి వద్ద నుంచి ఈరి లూర్దు మరియన్న దివ్య బలిపూజ ఉంటుందన్నారు. అనంతరం ఆరోగ్యమాత తేరు ఊరేగింపు నగరంలోని అన్ని ముఖ్య కూడళ్ల ద్వారా ఆరోగ్యమాత క్షేత్రానికి చేరుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు, భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సెప్టెంబరు 8న ఉదయం 8 గంటలకు మరియాపురం మేత్రాసన పీఠాధిపతులు బిషప్ గల్లెల ప్రసాద్ దివ్య బలిపూజ ఉంటుందని, అనంతరం ప్రత్యేక ప్రార్థనలు, భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కడప మేత్రాసన వికర్ జనరల్ మెన్సిగ్నోర్, ఈరి లూర్దు మరియన్న, కడప మేత్రాసన ఛాన్సలర్ ఫాదర్ సగినాల పాల్ ప్రకాశ్, సహాయక గురువులు ఫాదర్ ఎన్.రాజన్న, డీకన్ ప్రభు కుమార్, ఆరోగ్యమాత సభ మదర్ క్యాథరిన్, ఉపదేశి ప్రసాద్, బిషప్ కార్యదర్శి వరప్రసాద్, తిరునాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గురువులు

గంగ ఒడికి గణేషుడు...

■ ఘనంగా వినాయకుడి నిమజ్జనం ■ గ్రామోత్సవంలో చిందేసిన యువత ■ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

ఆదిపూజల దేవుడు... ఆది దంపతుల సుతుడు...
బొజ్జ గణపయ్య నిమజ్జనాన్ని ఆదివారం భక్తులు జిల్లాలో ఘనంగా నిర్వహించారు.
శుక్రవారం పందిళ్లలో ఏర్పాటు చేసిన గణపయ్యల భారీ విగ్రహాలను
చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. జై బోలో గణేష్ మహరాజ్‌కీ....గణపతి బొప్ప మోరియా
అంటూ నినాదాలు చేశారు. చక్కభజనలు, బ్యాండుమేళాలు, భక్తి గీతాలాపనలు, యువకుల ఈలలు, కేరింతల మధ్య గణపతి
నిమజ్జనం జరిగింది. కడప నగరానికి సమీపంలోని పాతకడప చెరువులో అవసరమైన మేర నీరు లేకపోవడంతో అధికారులు
రాజంపేట బైపాస్‌రోడ్డులోగల బచ్చుంపల్లె చెరువులో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు.
ఇర్కాన్ సర్కిల్‌లోని కేసీ కెనాల్, ఇంకొన్ని కుంటల్లోనూ మధ్యాహ్నం నుంచి నిమజ్జనం చేశారు.
విస్తృతమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు. - కడప కల్చరల్, ఫొటోలు: బెల్లం రవికుమార్


తొండూరులో వినాయకుడిని ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం


చిలంకూరులో ఆకట్టుకున్న కేరళ వాయిద్యం


వల్లూరులో...


దువ్వూరులో...


పులివెందులలో యువత కేరింత..



కడప నగరంలోని బచ్చుంపల్లె చెరువు వద్ద ఆదివారం లంబోదరుడి నిమజ్జన కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు



చిన్నమండెం: చాకిబండ చెరువులో వినాయకున్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు


పొద్దుటూరులో నిమజ్జనానికి తరలిన నేతాజీనగర్‌లోని గణనాథుడు


చాపాడు మండలంలోని కుందూ నదిలో ఏకదంతుడి నిమజ్జనం


కడప నగరంలో గణపతి నిమజ్జన కార్యక్రమంలో కేరళ సింగారి వాయిద్యం


కడప: బచ్చుంపల్లె చెరువులో గజాననుడి నిమజ్జనం


కడపలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకువస్తున్న విద్యార్థిని




పెనగలూరు మండలంలోని ఎస్‌ఆర్ పురం వద్ద నున్న మడుగులో..


కడపలో మట్టి వినాయకుడిని తలపై పెట్టుకుని వస్తున్న విద్యార్థిని


పోరుమామిళ్లలో నిమజ్జనానికి తరలిన గణనాథుడి విగ్రహాలు


ముద్దనూరులో...


సిద్దవటంలో...


కడప నగరంలో ...


కడప నగరంలో వినాయక నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న డీఎస్పీ మాసుం బాషా, ఆర్డీఓ చిన్నరాముడు

● జానపదం


సిద్దవటం మండలంలో వినాయక నిమజ్జనం సందర్భంగా జానపదం ఝల్లుమన్నది.. కళాకారులు సాంప్రదాయ బద్ధంగా చెక్కభజనతో అలరించారు. - సిద్దవటం


రంగుల హరివిల్లు: చాపాడు మండలం చియ్యపాడులో చవితి వేడుకల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు


వెయ్.. చిందేయ్.. : కడప నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా చిందేస్తున్న యువత


ఉల్లాసంగా.. : పొద్దుటూరులో గణేషుడి గ్రామోత్సవం సందర్భంగా రంగులు చల్లుకుంటున్న మహిళలు


ఎవరు కొడతారో: పొద్దుటూరులో వినాయక నిమజ్జనం సందర్భంగా ఉట్టి కొట్టే వేడుక తిలకిస్తున్న జనం

● మహా ప్రసాదం


చిన్నమండెం మండలం కలిబండలో వినాయకుడి లడ్డూ వేలం నిర్వహించారు. 15 కిలోల లడ్డూ రూ.1.63 లక్షలతో స్థానికుడు ఏ.మల్లికార్జున దక్కించుకున్నాడు. - చిన్నమండెం (రాయచోటి రూరల్)